RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ
VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ  సంపుటి : 13  సంచిక : 106  శుక్రవారం, ఆగష్టు 08, 2025 ,  పేజీలు - 8  వెల : 3/-




## ప్రధాని మోదీ "పరీక్ష పే చర్చ" కు గిన్నిస్ రికార్డు

# సర్టిఫికెట్‌ను అందజేసిన కేంద్రమంత్రి

**న్యూ ఢిల్లీ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్టాత్మక కార్యక్రమం 'పరీక్ష పే చర్చ'ను 2018 నుండి విద్యా మంత్రిత్వ శాఖ 'మైగవ్' సహకా రంతో నిర్వహిస్తోంది. ఇటీవల 2025లో జరిగిన ఈ ఎడిషన్‌కు "ఒక నెలలో సిటిజన్ ఎంగేజ్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌లో అత్యధిక మంది నమోదు చేసుకున్నారు" అనే గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లభించింది. ఇది కేవలం ఒకే నెలలో 3.53 కోట్ల రిజిస్ట్రేషన్లతో పౌర నిశ్చితార్థ వేదికపై అత్యధిక రిజిస్ట్రేషన్‌లతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లోకి ప్రవేశించింది.ఈ మేరకు గత ఆగస్ట్ 4వ తేదీని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పాటు అశ్విని వైష్ణవ్, జితిన్ ప్రసాద గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను అందుకున్నారు. ఈ నేపథ్యంలో ఇవాళ ప్రధాని మోదీని మర్యాదపూర్వకంగా కలిసిన కేంద్రమంత్రి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు గిన్నిస్ బుక్ సర్టిఫికెట్‌ను అందజేయడం ఇది రెండవసారి. ఇంతకు ముందు 2015లో ఆయన పెట్రోలియం, సహజ వాయువు మంత్రిగా ఉన్నప్పుడు, 12.57 కోట్ల కుటుంబాలకు నగదు బదిలీని అందించడానికి "పహల్" (ఎల్‌పిజికి ప్రత్యక్ష ప్రయోజన బదిలీ) పథకం ప్రపంచంలోనే అతిపెద్ద నగదు బదిలీ కార్యక్రమంగా గుర్తింపు పొందింది. దీంతో అప్పుడు ఆయన రికార్డును క్రియేట్ చేశారు. తర్వాత మోదీ నేతృత్వంలో "పరీక్ష పే చర్చ" ఒక నెలలోనే అత్యధిక రిజిస్ట్రేషన్‌లను పొందిన పౌర నిశ్చితార్థ వేదిక గా గిన్నిస్ బుక్‌లో స్థానం సంపాదించింది. పరీక్షకు ముందు ప్రధాని మోదీ విద్యార్థులతో సంభాషించే ఈ కార్యక్ర మం దేశవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులలో అపారమైన ఉత్సాహాన్ని నింపింది. దీంతో ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు చాలా మంది తల్లిదండ్రులు రిజిస్టర్ అయ్యారు.



దీంతో మరోసారి ఆయన గిన్నిస్ బుక్ సర్టిఫికెట్ అందుకు న్నారు .అయితే ఇప్పటివరకు, మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్యక్రమాలు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నాయి. అందులో రెండు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నాయకత్వంలో అమలు చేయబడ్డాయి. వీటితో పాటు, అంతర్జాతీయ యోగా దినోత్సవం (2015), ప్రధాన మంత్రి జన్ ధన్ కూడా గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నాయి.

## జస్టిస్ యశ్వంత్ వర్మకు బిగ్ షాక్

**న్యూ ఢిల్లీ :** నోట్ల కట్టల వ్యవహారంలో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న జస్టిస్ యశ్వంత్ వర్మకు సుప్రీం కోర్టు బిగ్ షాక్ ఇచ్చింది. ఆయన వేసిన పిటిషన్‌ను కొట్టేసింది. నోట్ల కట్టల వ్యవహారంపై త్రిసభ్య కమిటీ నియామకం సబబేనని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ మేరకు విస్పష్ట మైన తీర్పునిచ్చింది. జస్టిస్ దీపాంకర్ దత్తా నేతృత్వంలోని ధర్మాసనం ఈ తీర్పును వెలువ రించింది. కాగా, తన ఇంట్లో లభించిన నోట్ల కట్టల వ్యవహారంపై విచారణకు త్రిసభ్య కమి టీని ఏర్పాటు చేయడాన్ని జస్టిస్ యశ్వంత్ వర్మ సుప్రీం కోర్టులో సవాల్ చేశారు. అంతేకాదు.. తన అభిశంసనకు అప్పటి సీజేఐ సంజీవ్ ఖన్నా చేసిన సిఫారసును కూడా జస్టిస్ యశ్వంత్ వర్మ




తప్పుపట్టారు. ఎక్స్ పేరుతో జస్టిస్ యశ్వంత్ వర్మ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌ను పరిశీలించిన ధర్మాసనం.. ఇందులో లేవనెత్తిన అంశాలు పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశాలు కావని ధర్మాసనం తేల్చి చెప్పింది.

# రిజర్వేషన్లపై కిషన్ రెడ్డి చట్టం చదవాలి

## సీఎం రేవంత్ సూచనలు

**ఢిల్లీ, ఆగస్టు 7:** కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కిషన్‌రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కిషన్‌రెడ్డి ముందుగా చట్టం చదవాలని సూచించారు. రాజకీయ ఓబీసీ రిజర్వేషన్లలో ఏబీసీడీ వర్గీకరణ లేదని స్పష్టం చేశారు. బీసీఈకి ఇప్పటికే 4శాతం రిజర్వేషన్లు ఉన్నాయని తేల్చిచెప్పారు. కొత్తగా పదిశాతం రిజర్వేషన్లు ఎక్కడి నుంచి వచ్చాయి? అని ప్రశ్నల వర్షం కురిపించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం తాము పోరాడు తామని ఉద్ఘాటించారు సీఎం రేవంత్‌రెడ్డి. (గురువారం) ఢిల్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని చెప్పుకొచ్చారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోసం ఇవాళ సాయంత్రం వరకు వేచి చూస్తామని తెలిపారు. రాష్ట్రపతి స్వతంత్రంగా నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నామని అన్నారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ ఇవ్వకుంటే.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఒత్తిడి చేసినట్లుగా తాము భావిస్తామని పేర్కొన్నారు. 42శాతం రిజర్వేషన్ల అమలుకు ఉన్న అన్ని మార్గాలను తాము ప్రయత్నించామని చెప్పుకొచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి బీసీ రిజర్వేషన్లపై ఇక బీజేపీ నిర్ణయం తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. తమ కమిట్‌మెంట్‌కు బీజేపీ సర్టిఫికెట్ అవసరం లేదని తేల్చిచెప్పారు. ప్రజలను అబద్ధాలతో మభ్యపెట్టడం బీఆర్ఎస్ నైజమని విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల అమ లుకు తమ దగ్గర మూడు మార్గాలు ఉన్నాయని వెల్లడించారు. కేంద్రప్రభుత్వం ఆమోదం తెలిపే వరకు తాము వేచి చూస్తామని పేర్కొన్నారు. జీవో ఇచ్చి స్థానిక సంస్థల ఎన్నికలకు తాము వెళ్లమని క్లారిటీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ పరంగా 42శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతే ఎన్నికలకు వెళ్తామని స్పష్టం చేశారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై ఇతర పార్టీలపైనా తాము ఒత్తిడి తెస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ హైకోర్టు చెప్పినట్లే సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. మరోవైపు..(గురువారం) ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో సమావేశం అయ్యారు. పార్లమెంటులోని మల్లికార్జున ఖర్గే ఛాంబర్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు కలిశారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై ఖర్గేతో రేవంత్‌రెడ్డి చర్చించారు. ఈ సమావేశానికి మంత్రులు శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండాసురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,జూపల్లి కృష్ణారావు, హాజరయ్యారు



## డిగ్రీకి డిమాండ్

### ఈ సారి 1.97లక్షల మంది చేరిక



**హైదరాబాద్:** డిగ్రీ కోర్సుకు డిమాండ్ పెరిగింది. ఈ కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులు పోటీపడుతున్నారు. ఈ సారి 1.97లక్షల మంది విద్యార్థులు డిగ్రీ ఫస్టియర్‌లో చేరారు. నిరుడు 1.96లక్షల మంది చేరగా, ఈ సారి వెయ్యి మంది అధికంగా అడ్మిషన్లు పొందారు. దోస్త్ మూడు విడతల్లో 1,43,691 మంది చేరగా, స్పెషల్ ఫేజ్‌లో మరో 54,048 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందారు. దీంతో ఈ సారి అడ్మిషన్లు 1.97లక్షల మార్కు దాటాయి. రాష్ట్రం లో మొత్తం 960 కాలేజీలుండగా, 4,38,926 సీట్లున్నాయి. ఈ సారి 1,97,739 సీట్లు నిండాయి.

# అమెరికాపైనా 50 శాతం

### సుంకం విధించాలి: శశిథరూర్

**న్యూ ఢిల్లీ :** కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ అమెరికా తీసుకుంటున్న ఆర్థిక చర్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. భారత్ రష్యా నుంచి చమురు దిగుమతి చేస్తున్నదనే కారణంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ఎగుమతులపై 50 శాతం వరకు దిగుమతి సుంకాలు విధించడం అన్యాయమని ఆయన విమర్శించారు.రష్యాతో చమురు కొనుగోలు చేస్తున్నారనే సాకుతో ట్రంప్ అమెరికాపై 50 శాతం సుంకం విధించడంపై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్న అగ్రరాజ్యానికి ప్రతీకార సుంకాలతోనే బదులు ఇవ్వాలని సూచించారు. నిజానికి, చైనా భారతదేశం కంటే ఎక్కువగా రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకుంటుందని.. కానీ వాళ్లకు మాత్రం ట్రంప్ మినహాయింపు ఇచ్చిందని థరూర్



విమర్శించారు. భారతదేశంపై చైనా కంటే అధిక సుంకాలు విధిస్తూ అమెరికా ద్వంద్వ ప్రమాణాలను అనుసరిస్తోందని మండిపడ్డారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం అమెరికాలో భారతీయ ఉత్పత్తుల కొనుగోళ్లను తీవ్రంగా దెబ్బతీస్తుందని అన్నారు. అందుకే భారత ప్రభుత్వం కూడా అమెరికా దిగుమతులపై ప్రతీకార చర్యలు తీసుకోవాలని శశి థరూర్ సూచించారు.

### ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా

## ఇండియా కూటమి నిరసన

**– సోనియాగాంధీ**

**బీహార్ :** బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను సవరించడాన్ని వ్యతిరేకిస్తూ పార్లమెంట్‌ఆవరణలో ప్రతిపక్ష ఇండియా కూటమి ఆందోళనకు దిగింది. ఓటర్ల జాబితాను సవరించి ఇటీవల ఎన్నికల సంఘం విడుదల చేసిన ముసాయిదా జాబితాలో లక్షల మంది ఓట్లు గల్లంతయ్యాయని వారు మండిపడ్డారు.ఈ ఆందోళనలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైరపర్సన్ సోనియాగాంధీ కూడా పాల్గొన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితాకు వ్యతిరేకంగా ప్రతిపక్ష ఎంపీలు నినాదాలు చేశారు.




అదేవిధంగా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వలస కూలీలను అరెస్టు చేయడంపై కూడా విపక్ష ఎంపీలు మండిపడుతున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ.. ఈ విషయంలో తన ముఖ్యమంత్రులను నియంత్రించాలని చెప్పారు.

# విదేశాంగ విధానంలో మోదీ

## ప్రభుత్వం ఫెయిల్ : మల్లికార్జున్ ఖర్గే

**అమెరికా:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై అదనంగా 25శాతం పన్నులు ప్రకటించారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో పన్నులు విధిస్తున్నట్లు స్పష్టం చేశారు. దాంతో భారత్ నుంచి అమెరికా మార్కెట్‌కు వెళ్లే వస్తులపై మొత్తం 50శాతం పన్నులు విధించనున్నారు. అయితే, ట్రంప్ టారిఫ్స్‌పై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే విమర్శలు గుర్పించారు. సుంకాలు నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ విదేశాంగ విధానం వైఫల్యంగా అభివర్ణించారు.భారత దౌత్యం బలహీనంగా, గందరగోళంగా కనిపిస్తున్న నేపథ్యంలో ట్రంప్ ఈ చర్యలు తీసుకున్నారన్నారు. ఈ సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో



ప్రధాని మోదీ పూర్తిగా విఫలమయ్యారని.. ట్రంప్ నిరంతరం భారత్‌పై ఒత్తిడిని తీసుకువస్తున్నారని ఆరోపించారు. రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తుండడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తున్న ట్రంప్.. భారత్ నుంచి అమెరికాకు వచ్చే అనేక ఉత్పత్తులపై అదనంగా 25శాతం సుంకాలు విధించనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.

# కొన్ని అగ్ర దేశాల బెదిరింపులకు

## మనం భయపడేది లేదు:వెంకయ్య నాయుడు

**కృష్ణా, ఆగస్టు 7 :** ప్రపంచ ఆర్థిక అభివృద్ధిలో భారతదేశం నాలుగో స్థానంలో ఉందని.. త్వరలోనే మూడో స్థానానికి చేరుతుందని భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ఉద్ఘాటించారు. చదువుతో పాటు డిగ్రీ సంపాదించడమే కాదని.. సంస్కారం, విజ్ఞానం సంపాదించడం ముఖ్యమని వ్యాఖ్యానించారు. భావితరాలు ఈ అంశాలను గుర్తుపెట్టుకోవాలని దిశానిర్దేశం చేశారు. విద్యార్థులకు సంస్కారంతో ఉండేలా అలవాటు చేయాలని సూచించారు. విద్యాలయం, గ్రంథాలయం, సేవాలయం ఉండేలా చూడాలని ఆకాంక్షించారు వెంకయ్య నాయుడు. (గురువారం) కృష్ణా జిల్లాలోని ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెంకయ్య నాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సుంకర రామబ్రహ్మం, సుంకర అనిల్, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు, కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు డిగ్రీ సర్టిఫికేట్‌లను వెంకయ్య నాయుడు అందజేశారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు ప్రసంగించారు. కళాశాలలు, యూనివర్శిటీలకు వెళ్లి ప్రసంగించే కార్యక్రమాలను తాను పెట్టుకున్నానని చెప్పుకొచ్చారు. తాను పదవీ విరమణ చేశానే కానీ.. పెదవీ విరమణ చేయలేదని సరదాగా వ్యాఖ్యానించారు. ఉషారామ విద్యార్థులు అంటే ఎక్కడికి వెళ్లినా



గొప్పగా చెప్పుకోవాలని మార్గనిర్దేశం చేశారు.16 ఏళ్లుగా ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలలో మంచి విద్యను బోధిస్తున్నారని ప్రశంసించారు వెంకయ్య నాయుడు.దేశ భవిష్యత్తు గురించి నేటి తరానికి చెప్పాలనేదే తన సంకల్పమని పేర్కొన్నారు. డిగ్రీ పట్టాలు అందుకున్న ఈరోజు జీవితంలో మరచిపోలేని రోజని నొక్కిచెప్పారు. ప్రపంచంలో నేడు మన దేశం వేగవంతంగా అభివృద్ధి చెందుతోందని చెప్పుకొచ్చారు. కొన్ని అగ్రదేశాల బెదిరింపులకు మనం భయపడేది లేదని హెచ్చరించారు. మన పంచభూతాలను మనం గౌరవిస్తే.. అవి మనల్ని కాపాడతాయని ఉద్ఘాటించారు. మన తెలివిని దోచుకుని.. వారి గురించి గొప్పగా బ్రిటిష్ వారు చెప్పుకున్నారని తెలిపారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత మన తెలివి తేటలతో మనం సొంతంగా ఎదిగామని నొక్కిచెప్పారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతావనిలో మనం అమృత కాలంలో ఉన్నామని గుర్తుచేసుకున్నారు వెంకయ్య నాయుడు.

# సిట్ ముందుకు బండి సంజయ్

## ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ

**హైదరాబాద్:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే పలువురు నేతలను విచారించిన సిట్ వారి నుంచి వాంగ్మూలాలను సేకరించిన విషయం తెలిసిందే.. అయితే తాజాగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను సిట్ విచారించనుంది.కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను రేపు సిట్ అధికారులు విచారించనున్నారు. అనంతరం ఆయన వాంగ్మూలాన్ని సిట్ రికార్డు చేయనుంది. ఈ నేపథ్యంలో ఫోన్ ట్యాపింగ్ విచారణపై (గురువారం) కేంద్ర హోం శాఖ అధికారులు ఆయనతో భేటీ అయ్యారు. కేంద్ర హోం శాఖ అధికారులు ఫోన్ ట్యాపింగ్ విచారణపై ఆయనతో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ భేటీలో మాజీ పోలీస్ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నట్లు సమాచారం.గత



బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసిందన్న ఆరోపణలపై సిట్ విచారణ కొనసాగుతుంది. అయితే గతంలో తన ఫోన్, బంధువుల ఫోన్‌లు ట్యాప్ చేయబడ్డాయని బండి సంజయ్ ఆరోపించారు. ఇప్పటికే పలువురిని విచారించిన సిట్ ఆయన చేసిన ఆరోపణలపై బండి సంజయ్‌ను విచారించనుంది. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఉన్న విషయం తెలిసిందే.

# అందరి లెక్కలు సరి చేస్తాం

## ఐఏఎస్, ఐపీఎస్‌లకు కేటీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్

**హైదరాబాద్ :** రాష్ట్రంలోని ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మరో రెండేండ్లలో మళ్లీ అధికారంలోకి వస్తాం.. అందరి లెక్కలు సరి చేస్తామని కేటీఆర్ హెచ్చరించారు. పరిగి నియోజకవర్గంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉండే కలెక్టర్లు, పోలీసు అధికారులకు ఒక్కటే చెబుతున్నా. పచ్చి అబద్ధాలు ఆడుతున్నారు. ఖైరతాబాద్‌లో మొన్న రేషన్ కార్డుల పంపిణీ సందర్భంగా ఐఏఎస్, ఐపీఎస్ కలిసి చిలుక పలుకులు మాట్లాడుతున్నారు. కాంగ్రెసోళ్లు మాట్లాడినట్లు మాట్లాడుతున్నారు. ఎక్కువ సమయం లేదు. మరో రెండున్నరేండ్లలో మళ్లీ మేమే వస్తాం. ఎవరైతే ఎగిరెగిరి పడుతున్నారో.. రేవంత్ రెడ్డి కంటే ఎక్స్‌ట్రాలు చేసే వారందరి పేర్లు బరాబర్ రాసి పెట్టుకుంటాం. ప్రతి ఒక్కరి మాటలు యాది పెట్టుకుంటాం. అన్ని లెక్కలు సెటిల్ చేసే బాధ్యత నాది అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

కష్టపడి తెలంగాణ సాధించుకున్నాం. సాధించుకున్న తెలంగాణను అద్భుతంగా తయారు



చేసుకుంటూ వచ్చాం. తండాలను పంచాయతీలు చేస్తామని కాంగ్రెసోళ్లు చెప్పిన కాలేదు. కానీ కేసీఆర్ హయాంలో తండాలు పంచాయతీలు అయ్యాయి. కొత్త మండలాలు, జిల్లాలు ఏర్పాటు చేసుకున్నాం.వికారాబాద్‌లో కూడా కలెక్టరేట్ ఏర్పాటు చేసుకున్నాం. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మన కలెక్టరేట్‌లను ప్రశంసించారు. ఇతర రాష్ట్రాల్లోని సెక్రటేరి యట్‌లు కూడా తెలంగాణలోని కలెక్టరేట్ల మాదిరి లేవన్నారు. ప్రతి గడప ముందుకు పాలన తీసుకొచ్చారు కేసీఆర్. ప్రతి ఊరిలో రైతు వేదిక, ప్రకృతివనాలు, స్మశానవాటికలు, డంపింగ్ యార్డు ఏర్పాటు చేసుకున్నాం. రైతులకు 24 గంటల ఉచితంగా కరెంట్ ఇచ్చారు. 73 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశారు అని కేటీఆర్ గుర్తు చేశారు.

# ఈవీఎంలపై అనుమానాలు ఉన్నాయి

## రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు

**ఢిల్లీ:** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల నిర్వహణపై ఆయన మరోసారి తన గళం వినిపించారు. దేశంలో వస్తున్న ఎన్నికల ఫలితాలు అంచనాలను మించి ఉంటున్నాయని అనుమానం వ్యక్తం చేశారు. హర్యానా, మధ్యప్రదేశ్‌లోనూ.. ఇదే విధంగా ఫలితాలు వచ్చాయని తెలిపారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపైనా అనుమానాలున్నాయని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఎగ్జిట్, ఒపీనియన్ పోల్స్‌కు వ్యతిరేకంగా ఫలితాలు వచ్చాయని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల




ఫలితాలపై పరిశోధన చేసినట్లు వివరించారు. పరిశోధనలో తమ అనుమానాలు నిజమయ్యాయని చెప్పుకొచ్చారు. ఈవీఎంలతో ఎన్నికల నిర్వహణ అనుమానాలకు తావిస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు.

# ఏడాదికి రూ.25 వేలు

## నేతన్నలకు చంద్రన్న భరోసా

**అమరావతి:** చేనేత కుటుంబాలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరో శుభవార్త చెప్పారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో ఏర్పాటు చేసిన 11వ జాతీయ చేనేత దినోత్సవంలో ఆయన మాట్లాడుతూ.. కొత్త పథకం గురించి ప్రకటించారు. 'నేతన్న భరోసా' పథకం కింద చేనేత కుటుంబాలకు ఏడాదికి రూ.25 వేలు ఇస్తామని వెల్లడించారు. ఈ నెల నుంచి చేనేత కుటుంబాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. ఉచిత విద్యుత్ వల్ల



రాష్ట్రవ్యాప్తంగా 93 వేల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు.వ్యవసాయం తర్వాత ఎక్కువమంది ఆధారపడేది చేనేత పరిశ్రమ పైనే అని జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగాసీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు

# ఆర్సీపురంలో హంపీ షాపింగ్ మాల్ ప్రారంభం





**- భారీగా మహిళల రద్దీతో స్వల్ప ఉద్రిక్తతలు**

**ఆర్సీపురం,వాస్తవ తెలంగాణ న్యూస్:** పటాన్చెరు నియోజకవర్గంలోని ఆర్సీపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన హంపీ బట్టల షాపింగ్ మాల్ గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి,సినీ నటులు రీతూ వర్మా,నేహా శెట్టి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మహిళలను ఆకర్షించేందుకు మాల్ యాజమాన్యం ఓపెనింగ్ ఆఫర్ కింద 39 రూపాయలకే చీరలు అందిస్తామంటూ ముందస్తుగా భారీ ప్రచారం చేశారు.. ఈ ఆఫర్ తో చుట్టుపక్కల ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో మహిళలు మాల్‌కు తరలివచ్చారు.శ్రావణ మాసం వరలక్ష్మి వ్రతం, రాఖీ పౌర్ణమి ఉండటంతో మహిళలు, చిన్నారులు ఒక్కసారిగా వచ్చిన రద్దీతో మాల్ సిబ్బంది తట్టుకోలేక కొద్దిసేపు షాపింగ్ మాల్‌ను తాత్కాలికంగా మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.బిల్లింగ్ కౌంటర్ల వద్ద గంటల తరబడి వేచిచూడాల్సి రావడం, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగడంతో అమ్మకాలు మరింత ఆలస్యం కావడం గమనార్హం. చిన్నారులతో సహా వచ్చిన మహిళలు ఇబ్బందులకు గురయ్యారు. సరైన సదుపాయాలు లేకపోవడం, పార్కింగ్ సౌకర్యాలు కల్పించకపోవడం వల్ల రోడ్లపైనే వాహనాలు నిలిపివేయడంతో భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి లోనయ్యారు.ఈ నేపథ్యంలో పలువురు మహిళలు మీడియాతో మాట్లాడుతూ “చీరలు కొన్నా, కానీ బిల్ చేసే వరకూ రెండు గంటలుగా క్యూలోనే ఉన్నాం. విద్యుత్ పోయిందని బిల్లు చేయలేదు” అని వాపోయారు.ఇక, సినీ నటి రీతూ వర్మ,నేహా శెట్టి షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో పాల్గొని, హంపీ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.సామాన్య ప్రజల అంచనాలకు అనుగుణంగా మాల్ ప్రారంభోత్సవం జరగకపోవడంతో స్థానికులు నిరాశ చెందారు. భవిష్యత్‌లో ఇలాంటి భారీ ఈవెంట్లకు తగిన ఏర్పాట్లు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# డ్రైనేజ్ వాటర్ పొంగిపొర్లుతున్న పట్టించుకోని మున్సిపల్ అధికారులు



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ :** మేడ్చల్ పట్టణంలోని మేడ్చల్ మున్సిపల్ పరిధిలో కేఎల్ఆర్ శ్రీ కాలనీ లో గత రెండు నెలలుగా డ్రైనేజ్ వాటర్ పొంగిపొర్లుతున్న పట్టించుకోని మున్సిపల్ శాఖ అధికారులు పలుసమార్లు విన్నవించుకున్న మా సమస్య ఇది చెప్పుకున్న కాలనీవాసులు ఈ మురుగునీటి వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని దోమలతో వ్యాధుల బారిన పడుతున్నామని పలుమర్లు మున్సిపల్ కమిషనర్ గారికి విన్నవించడం జరిగింది తాత్కాలికంగా క్లియర్ చేసి వెళ్తున్నారు తప్ప దీనికి శాశ్వత పరిష్కారం అనేది ఇప్పటివరకు లేదు దీనిపైన వెంటనే మున్సిపల్ కమిషనర్ గారు వెంటనే చర్యలు తీసుకొని మాకు ఈ మురుగునీటి నుంచి డ్రైనేజీ వాటర్ నుంచి విముక్తి కలిగించాలని శ్రీ కాలనీవాసులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ బీసీ42 శాతం రిజర్వేషన్ల పెంపు ఒక నాటకం

**- జూపల్లి నరేష్ నాగారం బిజెపి సీనియర్ నాయకులు**



**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణన పూర్తి చేసి 6 నెలలు అవుతోంది కానీ ఇప్పటికీ ఏ ఒక బీసీ కులం జనాభా వివరాలు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టలేదు, అలాగే ఇప్పుడు పెంచుతామని చెబుతున్న 42 శాతం బీసీ రిజర్వేషన్లలో వర్గాలకు ఎంత కేటాయిస్తారు అనేది ఇంకా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్ణయం తీసుకోలేదు అలాగే అంటే ఇప్పుడు ఉన్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 27 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి కనుక బీసీ జాబితాలో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు పెంచి కేవలం 5 శాతం రిజర్వేషన్లను మాత్రం బీసీలకు కేటాయించాలని కాంగ్రెస్ పన్నాగం పన్నుతోంది,ఈ కుట్రలను సామాన్య బీసీ ప్రజానికం తిప్పి కొడుతుంది,వీలైతే రాష్ట్ర ప్రభుత్వం పరిదిలో ఉన్న విద్యా ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను పెంచవచ్చు కదా, ముస్లింలకు మైనార్టీ హోదాలో 4 శాతం రిజర్వేషన్ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం జరిగింది, తర్వాత ఈ డబ్ల్యూ ఎస్ కోటాలో 10% రిజర్వేషన్లు కూడా ముస్లింలు పోటీపడి ఉద్యోగాలు సంపాదిస్తున్నారు రాజకీయంగా అవకాశాలు పొందుతున్నారు, ముస్లింలు 12 శాతం ఉంటే 24% రిజర్వేషన్ అమలవుతుంది మరి బీసీలు రాష్ట్రవ్యాప్తంగా 56% ఉంటే వీళ్లకు 42 శాతం లో 10 శాతం ముస్లింలకు పోతే 32 శాతం రిజర్వేషన్ ఉంటుంది, కావున ఇది కేవలం కేంద్ర ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసేదేమి లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం కి గనుక చిత్తశుద్ధి ఉంటే 42 శాతం రిజర్వేషన్లు బీసీలు గా ఉన్న ఉత్పత్తి కులాలకు మాత్రమే రాజ్యాంగపరంగా రిజర్వేషన్ అమలుపరచాలి మతాలకు అనుగుణంగా రిజర్వేషన్ అనేది రాజ్యాంగంలో లేదు. అందరికీ సమానంగా రిజర్వేషన్ జరగాలని నాగారం మున్సిపాలిటీ బీజేపీ సీనియర్ నాయకులు జూపల్లి నరేష్ అన్నారు.

# బావా బ్రోస్ బిస్ట్రో రెస్టారెంట్ ను ప్రారంభించినా పరమేశ్వర్ రెడ్డి

**- నాణ్యత,రుచి మా ప్రత్యేకత ప్రొప్రైటర్ ప్రీతమ్**




**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్రా మండల్ సైనిక్ పూరి లో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా బావా బ్రోస్ బిస్ట్రో ప్రారంభించారు.బావా బ్రోస్ బిస్ట్రో నిర్వాహకులు ప్రీతమ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా మందుముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ - వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా సేవలందిస్తూ బావా బ్రోస్ బిస్ట్రో మంచి వృద్ధి సాధించాలన్నారు. నిర్వాహకులు ప్రీతమ్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకారపు అరుణ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోలెపాక అంజయ్య , రాయని ఉదయ్ కిరణ్, సురేష్, జెమిని, మల్లేష్, రాజు, అనిల్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్‌సీ 6వ వార్షికోత్సవ వేడుకలో ముఖ్యఅతిథిగా హాజరైన పరమేశ్వర్‌రెడ్డి

**- కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి**




**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్రా మండల్. సైన్టిఫిక్ రీసెర్చ్ అండ్ కంమ్యూనిటీ 6వ వార్షికోత్సవ వేడుకలో ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా, మరియు కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుక ప్రారంభించారు. ఈ సందర్బంగా మందుముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ- కాంగ్రెస్ యువనాయకులు- సైన్టిఫిక్ రీసెర్చ్ అండ్ కంమ్యూనిటీ వ్యవస్థాపకులు తన్నీరు శ్రీహరి ఒక్కరుగా ప్రారంభించి కార్పొరేట్ స్థాయిలో సంస్థను అభివృద్ధికి తీసుకొచ్చి 6వ వార్షికోత్సవ వేడుకను నిర్వహించడం అభినందనీయం అని తెలిపారు . స్టార్టప్ సంస్థను స్థాపించాలనే నేటి తరం యువతకు శ్రీహరి మార్గదర్శకులు అని అభినందించారువిద్యావంతులైన యువత ప్రభుత్వ ఉద్యోగాలకై ప్రయత్నిస్తూనే స్టార్టప్ కంపెనీలు , స్వయం ఉపాధి సంస్థలను స్థాపించాలని కోరారు .కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ- ఎస్ ఆర్ సిఈఓ తన్నీరు శ్రీహరి స్థానిక విద్యావంతులు ఎస్ ఆర్ సి సంస్థను స్థాపించి స్థానిక యువతకు ఉపాధి కల్పించడం యువతకు స్ఫూర్తిదాయకులని అభినందించారు. తాను ఉపాధి కల్పిస్తూ 70మంది ఉద్యోగుల కుటుంబాలకు బాసటగా నిలవడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ , లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షులు బి శివరామ కృష్ణ, కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు- ఏ ఎస్ రావ్ నగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు కొత్త అంజిరెడ్డి,సిపిఎం నాయకులు కురునెల్లి వెంకట్, ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ పటేల్, ఎం పి యు పీ ఎస్ కాప్రా ప్రధానోపాధ్యాయులు వి రామ్ రెడ్డి అతిథులుగా హాజరై ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో కాప్రా డివిజన్ కాంగ్రెస్ నాయకులు పి పవన్ కుమార్, పడమటి మల్లారెడ్డి, బాబురావు,కొబ్బనూరి నాగరాజు శ్రీధర్ రెడ్డి,సంతోష్ చారి, జి సత్యనారాయణ, తోట కూర శ్రీకాంత్, మూర్తుజా,బాలయ్య, ప్రదీప్ ,అహ్మద్,ఆకుల సంతోష్, మనోజ్ కుమార్, కనకరాజు ,హరి , విజయ్, దయ తదితరులు స్థానిక నాయకులు ఎన్ మహేష్, సత్తయ్య, సత్యనారాయణ, కుమార్, రామకృష్ణ తదితరులు మరియు ఎస్ ఆర్ సి ఉద్యోగులు పాల్గొన్నారు.

# అల్లం కృష్ణ యాదవ్ భౌతికకాయానికి ఎంపీఆర్ నివాళి



**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్** మేడ్చల్ జిల్లా కాప్రా ఎల్లారెడ్డి గూడ కు చెందిన కృష్ణ యాదవ్ అనారోగ్యంతో మృతి చెందారు.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి కృష్ణ యాదవ్ భౌతిక కాయానికి పూల మాల సమర్పించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో నాగశేషు ,ఆకారపు అరుణ్, మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ విఠల్ నాయక్,నాగరాజు,టిల్లు యాదవ్ గురువారం కృష్ణ యాదవ్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు.కృష్ణ యాదవ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఫామ్ హౌస్ లతో వీకెండ్ వినోదాలు



**మాజీ ఎమ్మెల్యే -హనుమంతరావు** మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : గురుకుల పరుగుల జీవితాలలో ప్రశాంతవంతమైన ప్రజల సందర్శన కోసం ఫామ్ అవుదులు ఎంతగానో ఉపయోగపడతాయి మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు, అందుకు మనోహరాబాద్ మండలం నిలుస్తుంది అని మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంత రావు అన్నారు. గురువారం మనోహరాబాద్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరోవా ఫామ్ హౌస్ ను మహిపాల్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. యువత వ్యాపారం వైపు ద్రుష్టి సారించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. అంతకుముందు యజ్ఞ కార్యక్రమం లో పూజ కార్యక్రమం లో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాక్స్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి,నాయకులు యాదగిరి, వెంకటేష్,వెంకట్ రెడ్డి, జావీద్ పాషా,దర్మేందర్ మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సిఎంఆర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# శిఖం భూమి మాయం



**సర్వే నెంబర్ 447 లో కోట్ల విలువైన భూమిని కబ్జా.**
**- తూప్రాన్ నడిబొడ్డున అక్రమాలు**
**- పట్టించుకోని అధికారులు**




**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** ఒకప్పుడు వ్యవసాయ పొలాలు ఉన్న సమయం లో ప్రభుత్వ శిఖం భూముల జోలికి రైతులు వెళ్లేవారు కాదు. కాని కాలక్రమేనా వ్యవసాయం క్రమంగా తగ్గిపోయి నివాసాలు పెరిగిపోవడం తో శిఖం భూములు మాయమవుతున్నాయి. తూప్రాన్ పట్టణం లో నడిబొడ్డున ఆర్డీఓ కార్యాలయం సమీపంలో ఉన్న సర్వే నెంబర్ 447 లో 3.2 ఎకరాల శిఖం భూమిపై కొందరు రియల్టర్లు కన్ను వేసి రాజకీయ పలుకుబడి ఉపయోగించి గుంటలు గా కబ్జాలు చేసి నిర్మాణాలు చేపడుతూ క్రమ క్రమంగా శిఖం భూమిని అన్యాక్రాంతం చేస్తున్నారు. గతంలో శిఖం భూమి కబ్జాకు కొందరు ప్రయత్నం చేయగా పలు ప్రజా సంఘాలు అడ్డుకున్నాయి. ఆ సమయంలో అధికారులు కంటి తుడుపు చర్యగా ప్రభుత్వ భూమి గా గుర్తిస్తూ బోర్డు ఏర్పాటు చేశారు. క్రమేనా కొద్ది రోజులు స్థబ్దుగా ఉన్న వ్యవహారం ప్రభుత్వం మారడంతో శిఖం భూమి కబ్జాల పరంపర కొనసాగుంది.ఆర్డీఓ కార్యాలయం రోడ్ లో ఫ్రీడమ్ పార్క్ పక్కన శిఖం భూమి కొందరు కబ్జా కు పాల్పడి నిర్మాణాలు సైతం చేపడుతున్నారు. ఇంత జరుగుతున్నా నిత్యం డివిజన్ రెవెన్యూ అధికారి రాకపోకలు సాగించే దారిలోనే అక్రమణలకు ఎ అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడం విడ్డురం అని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులు అక్రమణలకు సహకరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఉన్నతధికారులు స్పందించి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతున్నారు.

# మహాసంపార్క్ అభియాన్ లో భాగంగా ఇంటింటికి బీజేపీ.




**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** బిజెపి మహాసంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన “ఇంటింటికి బిజెపి - ప్రతి గడపకు బూత్ అధ్యక్షుడు”అనే కార్యక్రమంలో గురువారం రోజున మనోహరాబాద్ మండల%శీ% కళ్ళకల్ గ్రామంలో తాజామాజీ రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు,ఈ కార్యక్రమంలో అమలు కాని హామీలు ఎన్నో ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ అదేక్రమంలో కేంద్రము లోని మోదీ సర్కారు చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించరు,ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ అధ్యక్షులు కమ్మరి నరేందర్ చారి,( కరాటే) మల్లేష్, ఎర్ర కృష్ణ, గోపాల్, రాజు, అనిల్, గణేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు

# ఏపీలోని మహిళలకు అలర్ట్ ఆ రూట్లో ఫ్రీ బస్సు ఉండదట టికెట్ తీసుకోవాల్సిందే




**అమరావతి, ఆగస్టు 7** :ఏపీలోని చంద్రబాబు సర్కార్.. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మహిళలకు ఉచిత బస్సు పథకం త్వరలోనే ప్రారంభం కాబోతోంది. ఆగస్టు15 నుంచి మహిళలకు ఉచితంగా బస్సులో ప్రయాణం చేసే అవకాశం కల్పించనున్నారు. గుర్తింపు కార్డుతో.. ఐదు రకాల ఆర్టీసీ సర్వీసుల్లో మహిళలకు అవకాశం కల్పిస్తామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ నుంచి ఎక్కడికైనా ఆయా బస్సుల్లో ఆడపిల్లలు, మహిళలకు బస్సు ఫ్రీ.. ట్రాన్స్ జెండర్లకు కూడా ఈ పథకం వర్తింపజేసేలా ప్రభుత్వం ప్రత్యేక మార్గదర్శకాలు సిద్ధం చేసింది. అయితే.. తాజాగా ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. ఆ ఒక్క రూట్‌లో మాత్రం ఉచిత బస్సు ప్రయాణం వర్తించదని చెప్పారు. విశాఖలో డిపో మేనేజర్ల సమీక్ష సమావేశంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణతో కలిసి ఆర్టిసి ఎండీ ద్వారకాతిరుమలరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడారు. తిరుపతి నుంచి తిరుమలకు వెళ్లే సప్తగిరి ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణం వర్తించదని క్లారిటీ ఇచ్చారు. అంతేకాదు.. ఉచిత బస్సు సౌకర్యం ఘాట్ రోడ్డులో రాకపోకలు కొనసాగించే బస్సుల్లో ఉండదన్నారు. భద్రతా కారణాల దృశ్య ఆయా రూట్లలో ఉచిత బస్సు పథకాన్ని వర్తింపజేయడం లేదని చెప్పారు. ఈ విషయాన్ని మహిళలు గుర్తించాలని అన్నారు. అయితే.. ఏజెన్సీలో ఘాట్ రోడ్డు కాని ప్రాంతాల్లో యథావిధిగా పథకం వర్తిస్తుందని క్లారిటీ ఇచ్చారు. వాస్తవానికి ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో కూడా మహిళలు ఉచితంగా ప్రయాణించొచ్చు.. కానీ, తిరుపతి నుంచి తిరుమలకు వెళ్లే సప్తగిరి ఎక్స్‌ప్రెస్ సర్వీసులకు మాత్రం పథకం వర్తించదని ఫుల్ క్లారిటీ ఇచ్చారు.ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలో స్త్రీశక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందని ద్వారకా తిరుమలరావు అన్నారు. జీరో టికెట్ విధానం అమలు చేస్తామన్నారు ఆర్టీసీ ఎండి. ఏపీ వ్యాప్తంగా ఏ జిల్లా నుంచి ఎక్కడికైనా.. ఉచితంగా ప్రయాణించవచ్చని ఆయన చెప్పారు. ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు నేపథ్యంలో బస్సుల్లో రద్దీ పెరిగే అవకాశం ఉందని.. అందుకు తగ్గట్టుగా బస్సులను సిద్ధం చేశామన్నారు.

# విశాఖలో పేకాట మహిళలు అరెస్ట్ సమాచారం ఇచ్చిన భర్త



**విశాఖపట్నం:** గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న ఆరుగురు మహిళలను తాజాగా విశాఖ నాలుగో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక లలితానగర్ ప్రాంతంలో మహిళలు పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో పోలీసులు రంగంలోకి దిగి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో జూదం ఆడుతున్న ఆరుగురు మహిళలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 22,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.అయితే, ఈ ఘటనలో ఆసక్తికర విషయం ఏమిటంటే.. తన భార్య పేకాటకు బానిస అవుతోందని, ఎన్నిసార్లు చెప్పినా వినడం లేదని ఒక భర్త ఆగ్రహంతో పోలీసులకు సమాచారం ఇచ్చాడు. అయితే, మహిళలు ఇలా పేకాటకు అడిక్ట్ అవడం నగరంలో కుటుంబ విభేదాలు, ఆర్థిక నష్టాలు వంటి సమస్యలకు దారితీస్తోంది.సాంప్రదాయికంగా పురుషులకే పరిమితమై కనిపించే పేకాటను మహిళలు కూడా అలవాటు చేసుకుంటున్నారన్న దానికీ ఈ ఘటన ఉదాహరణ. భర్తలే పోలీసులకు సమాచారం ఇవ్వడం, పోలీసుల చర్య, మహిళల అరెస్ట్.. ఇది సమాజంలో మారుతున్న పరిస్థితులను తెలియజేస్తుంది.

# వైసీపీకి బిగ్ షాక్

## ఎంపీ అవినాష్ రెడ్డిపై మరో కేసు



**కడప, ఆగస్టు 7 :** వైసీపీ నేతలు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సతీష్ రెడ్డిలపై పులివెందుల పోలీసులు కేసు నమోదు చేశారు. అవినాష్ రెడ్డి, సతీష్ రెడ్డిలు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి అనుమతి లేకుండా అధిక సంఖ్యలో కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారని ఎంపీడీవోకు కొంతమంది ఫిర్యాదు చేశారుపులివెందులలో నిన్న జరిగిన ఘర్షణకు సంబంధించి తెలుగుదేశం వైసీపీ శ్రేణులపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదయ్యాయి. టీడీపీకి చెందిన నలుగురు నేతలతో పాటు మరికొందరిపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. వైసీపీకి చెందిన ఇద్దరు నేతలతో పాటు మరికొందరిపై పులివెందుల పోలీసులు నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేశారు.

# ఏపీలో అనుకోని ప్రమాదం అప్రమత్తమైన అధికారులు



**తిరుపతి, ఆగస్టు 7 :** శ్రీ సిటీ నుంచి బెంగళూరుకు వెళ్తున్న ఈచర్ ట్రక్(గురువారం) తెల్లవారుజా మున తిరుపతి జిల్లా రేణిగుంట మండలం మల్రిగుంట సర్కిల్ వద్ద స్కూటర్ అడ్డు రావడంతో అదుపు తప్పింది. ఈ ఘటనలో ట్రక్ బోల్తా పడటంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. స్థానికులు వెంటనే గాజులమండ్యం, రేణిగుంట పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందజేశారు. అగ్నిమాపక అధికారులు మంటలను అదుపు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రమాదం జరగడంతో ఈ ప్రాంతంలో ట్రాఫిక్ జాం నెలకొంది. ట్రాఫిక్‌ను పోలీసులు క్రమబద్ధీకరిస్తున్నారు. ఈ ఘటనతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అతి కష్టం మీద లారీ ముందు అద్దాలను పగలగొట్టి డ్రైవర్ బయటకు దూకాడు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.కర్నూలు జిల్లాలో ప్రమాదం.మరో ఘటనలో.. కర్నూలు జిల్లాలోని వెల్దుర్తి దగ్గర జాతీయ రహదారిపై ముందుగా వెళ్తున్న లారీని మార్నింగ్ స్టార్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో పలువురికి గాయాలు, డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. క్షతగ్రాతులను వెంటనే కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

# బోంతపల్లి శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం రాజగోపుర శంకుస్థాపన కార్యక్రమం





**గుమ్మడిదల మున్సిపాలిటీ, బోంతపల్లి (వీరన్నగూడెం)** గ్రామంలో గల పవిత్రమైన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో రాజగోపుర నిర్మాణ కార్యక్రమానికి భక్తుల కోరిక మేరకు నేటి విశిష్ట సందర్భంలో ప్రారంభం పలికినది.ఈ మహాకార్యక్రమాన్ని పటాన్‌చెరు శాసనసభ్యులు గౌరవనీయులు గూడెం మహిపాల్ రెడ్డి గారు ఘనంగా ప్రారంభించారు. ముందుగా శుభకాంక్షల నడుమ కొబ్బరి కొట్టి, పూజా కార్యక్రమాలను నిర్వహించి గోపుర నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధికి తన ప్రతి క్షణాన్ని అంకితం చేసిన దేవస్థాన కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి గారు, ధర్మకర్తలు ఉప్పునూతుల అశోక్ గౌడ్, మండల శ్రీనివాస్ గౌడ్, ఆశ, యాదగిరి గౌడ్, కృష,వీరాస్వామి, బజరంగ్ సింగ్, భాస్కర్ గౌడ్, కోటేష్ గౌడ్, రాజు గార్లు ముఖ్య పాత్ర పోషించారు.అనంతరం ఘనంగా జరిగిన వేదఘోషల మధ్య పండితుల చేత గోపుర పూజలు, కుంకుమార్చనలు, వేద పారాయణాలు జరగడం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచాయి.స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ ఘన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆలయ గోపుర నిర్మాణం భవిష్యత్ తరాలకు దివ్యమైన ఆధ్యాత్మిక కేంద్రమయ్యేలా ఈ ప్రణాళికలను రూపొందించినందుకు అందరూ ప్రశంసలు వ్యక్తం చేశారు.ఇలాంటి కార్యక్రమాల ద్వారా హిందూ సంప్రదాయాల విలువలు నూతనోత్సాహంతో ముందుకు సాగుతాయని సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులు అధికారులు ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు



# ప్రతి అతిథికి మంగళగిరి వస్త్రం బహుమతి మంత్రి లోకేష్ నూతన సంప్రదాయం




అమరావతి, ఆగస్టు 7: మంగళగిరిలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. యువగళం పాదయాత్రలో చేనేతల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి హామీ ఇచ్చామని గుర్తుచేశారు. గురువారం) మంగళగిరిలో మంత్రి నారా లోకేష్ పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో లోకేష్ మాట్లాడారు. ప్రతిపక్షంలో ఉండగానే చేనేతలను సొంత నిధులతో అన్ని విధాలా ఆదుకుంటూ వచ్చామని ఉద్ఘాటించారు మంత్రి నారా లోకేష్.చేనేతల ఆదాయం 30శాతం పెరిగేలా అన్నివిధాలా చర్యలు తీసుకున్నామని మంత్రి నారా లోకేష్ నొక్కిచెప్పారు. చేనేతలను ఆదుకుంటూనే స్వర్ణకారులకు ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. అతిథులు ఎవరిని కలిసినా మంగళగిరి వస్త్రాన్ని బహుమతిగా ఇచ్చే ఆనవాయితీ పెట్టు కున్నామని చెప్పుకొచ్చారు. ఏపీవ్యాప్తంగా డబుల్ ఇంజిన్ సర్కారు నడుస్తుంటే... మంగ ళగిరిలో ట్రిపుల్ ఇంజన్ సర్కారు నడుస్తోందని ఉద్ఘాటి ంచారు. ప్రతీ ప్రజాసమస్యను బాధ్యతగా తీసుకు ని పరిష్కరిస్తున్నామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చి తీరుతా మని తెలిపారు. చేనేతల అభ్యున్నతి కోసం పోరా డిన ప్రగడ కోటయ్య జయంతిని అధికా రికంగా ఏపీ ప్రభుత్వాన్ని మంత్రి నారా లోకేష్ కోరారు.

# గొడ్డలిపోటును గుండెపోటుగా నమ్మించారు

## వైఎస్ సునీత సంచలన వ్యాఖ్యలు



**కడప:**వైఎస్ సునీత మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. గురువారం ఆమె జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్ వివేకా హత్య కేసుపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత కొద్దిరోజులుగా పులివెందులలో జరిగుతున్న ఘటనలు చూస్తుంటే వివేకా హత్య గుర్తుకు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.క్రైమ్ సీన్‌ను తుడిచేశారు..నాన్న గొడ్డలిపోటుతో పడిఉంటే.. గుండెపోటు అని చెప్పారని సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులను బెదిరించి క్రైమ్ సీన్‌ను తుడిచేశారని ఆరోపించారు. హత్య తరువాత కొందరు వ్యక్తులు లెటర్ తీసుకువచ్చి ఆదినారాయణ రెడ్డి, సతీష్ రెడ్డి, బిటెక్ రవిలు హత్య చేసినట్లుగా తనని సంతకం పెట్టామన్నారని తెలిపారు. తాను ఎంత బలవంతం చేసినా సంతకం పెట్టలేదని స్పష్టం చేశారు.అప్పుడు వైఎస్ అవినాష్ రెడ్డి అనుచరులు పోలీసులను బెదిరించారని ఆరోపించారు. (వివేకా)ను టీడీపీ నేతలు చంపారని నమ్మబలికారని తెలిపారు.నిందితులు ఇంకా బయటే ఉన్నారు..తమ బంధువు సురేష్ అనే వ్యక్తిపై దాడి జరిగిందని సునీత ఆవేదన వ్యక్తం చేశారు. అతనిపై ఎంపీ అవినాష్ అనుచరులు దాడి చేయించారన్న అనుమానం ఉందని పేర్కొన్నారు. గత 6 ఏళ్ళుగా కేసుపై పోరాడుతూనే ఉన్నామని తెలిపారు. ఇంత వరకు దోషులకు శిక్ష పడలేదని అసహనం వ్యక్తం చేశారు. నాన్న(వివేకా)ను హత్య తాను, రాజశేఖర్ రెడ్డి కలిసి చేయించారని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తప్పు చేసిన వారికి శిక్ష పడాలని డిమాండ్ చేశారు. హత్య కేసు నిందితులు బయట తిరుగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాన్న(వివేకా) పుట్టినరోజు..వివేకా) పుట్టినరోజు అని సునీత గుర్తు చేశారు. కానీ తనని తన తల్లి పులివెందులకు రావద్దని చెప్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం కోసం పోరాడడానికి సెక్యూరిటీ పెట్టుకుని తిరగాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పుకొచ్చారు. ఏ రోజైనా కచ్చితంగా న్యాయం గెలుస్తుందని నమ్ముతున్నాని ధీమా వ్యక్తం చేశారు. తన మీద, తన భర్త మీద కేసులు పెడుతున్నారని తెలిపారు. ఎన్ని కేసులు పెట్టిన, బెదిరించిన భయపడే పరిస్థితి ఉండదని హెచ్చరించారు. న్యాయం జరిగే వరకు పోరాడుతూనే ఉంటామని సునీత స్పష్టం చేస్తున్నారు.అయితే తాజాగా.. వైసీపీ నేతలు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, సతీష్ రెడ్డిలపై పులివెందుల పోలీసులు కేసు నమోదు చేశారు. అవినాష్, సతీష్‌లు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి అనుమతి లేకుండా అధిక సంఖ్యలో కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారని కొంతమంది ఫిర్యాదు చేయడంతో వారిపై కేసు నమోదు అయ్యింది.

# తిరుపతిలో దళిత డ్రైవర్‌పై దాడి పోలీసు శాఖ సీరియస్






**అమరావతి:** తిరుపతిలో దళిత యువకుడిపై వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి అనుచరుల దాడి ఘటనను పోలీసు శాఖ సీరియస్‌గా తీసుకుంది. దళిత డ్రైవర్ పవన్ కుమార్‌పై దాడి వీడియో వైరల్‌గా మారడంతో లోతైన విచారణకు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే రంగంలోకి దిగిన పోలీసులు.. కరుణాకర్ రెడ్డి, ఆయన తనయుడు అభినయ్ రెడ్డి సమక్షంలో, వారి కార్యాలయంలోనే ఈ దాడి జరిగినట్లు భావిస్తున్నారు.బాధితుడు పవన్ తండ్రి నీలం జయరాజు ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు పూర్తిగా ఘటనపై దర్యాప్తు చేపట్టారు. ఘటనలో ఇద్దరు ముగ్గురు పాల్గొన్నారని అధికారులు నిర్ధారించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే జగ్గారెడ్డి అనే ఒక నిందితుడిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. ప్రధాన నిందితుడి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. అయితే, వీరిని మధ్యాహ్నం లోగా పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.దళిత డ్రైవర్‌పై దాడి చేసిన అనిల్ రెడ్డితో పాటు దాడిలో అభియన్ రెడ్డి, కరుణాకర్రెడ్డి, ఇతరుల పాత్రపైనా కూడా అధికారులు విచారణ చేస్తున్నారు. హింసిస్తూ వీడియోలు తీయడమే కాకుండా వాటిని ఎవరెవరికి పంపారనే అంశంపైనా విచారణ జరుపుతున్నారు. పవన్ కుమార్‌ను ఏ కారణంతో దాడి చేశారు?దళిత యువకుడిని ఇంత పాశవికంగా హింసించడానికి గల కారణాలు ఏంటి అనే కోణంలోను దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తును పర్యవేక్షిస్తున్న పోలీసు ఉన్నతాధికారులు ఘటనలో కారకులైన అందరిపైనా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# తురకా కిషోర్‌ను తక్షణమే విడుదల చేయండి: హైకోర్టు



**అమరావతి, ఆగస్ట్ 07:** వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రధాన అనుచరుడు, మాచర్ల మున్సిపల్ మాజీ చైర్మన్ తురకా కిషోర్‌ను తక్షణమే విడుదల చేయాలని హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది. అతడి విడుదలపై కోర్టు ఇచ్చే తుది తీర్పునకు లోబడి ఉంటుందని వెల్లడించింది. కిషోర్ అరెస్ట్ విషయంలో పోలీసులు చట్ట నిబంధనలు ఉల్లంఘించారని హైకోర్టు స్పష్టం చేసింది. అయితే మేజిస్ట్రేట్ మైండ్ అప్లై చేయలేదని ప్రాథమికంగా అభిప్రాయపడుతున్నామంటూ హైకోర్టు ధర్మాసనం కాస్తా ఘాటుగా వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలోనే తురకా కిషోర్ విడుదలకు ఆదేశాలు ఇస్తున్నామని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ కేసులో కౌంటర్ దాఖలు చేయాలని ఈ సందర్భంగా ప్రాసిక్యూషన్‌ను ఆదేశించింది. మరోవైపు తురకా కిషోర్‌కు ఇటీవల అన్ని కేసుల్లో బెయిల్ లభించింది. దీంతో గుంటూరు జిల్లా జైలు నుంచి విడుదలయ్యారు. అయితే ఆ వెంటనే మరో కేసులో అతడిని రెంటచింతల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో కిషోర్‌ను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారంటూ పోలీస్ వాహనం ఎదుట తురకా కిషోర్ కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. దీంతో వారిని పక్కకు నెట్టి.. తురకా కిషోర్‌ను రెంటచింతల పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అనంతరం అతడిని జైలుకు తరలించారు. కిషోర్‌పై ఇప్పటికే పలు కేసులు నమోదయ్యాయి. గత స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా టీడీపీకి చెందిన పలువురు నేతలు మాచర్లలో పర్యటించారు. ఈ సందర్భంగా వారి వాహనంపై తురకా కిషోర్ కర్రతో దాడి చేశారు. అనంతరం అతడిపై పలు కేసులు నమోదవుతున్నాయి. దీంతో గత కొద్ది నెలలుగా అతడు జైలులో ఉన్న సంగతి తెలిసిందే.

## స్పీకర్ సంచలన కామెంట్స్ రాష్ట్రాభివృద్ధికి అడ్డుపడుతున్న కేంద్రం




**చెన్నై:** కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి అడుగడుగునా అడ్డుకుని, లేనిపోని ఆటంకాలు సృష్టిస్తోందని శాసనసభ స్పీకర్ అప్పావు ఆరోపించారు. తిరునల్వేలిలో గురువారం ఉదయం ఆయ న మీడియాతో మాట్లాడుతూ.. దేశ విదేశీ వ్యవహారాల విధానం బలహీనమై పోయిందని, పహల్గామ్ దాడులకు సంబంధించి పాకిస్తాన్‌ను ప్రపంచ దేశాలేవీ ఖండించలేదని గుర్తు చేశారు.రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించినట్లు అన్నాడీఎంకే నేతలు ఆరోపిస్తున్నారని, తిరుప్పూరు వద్ద అన్నాడీఎంకే ఎమ్మెల్యేకి చెందిన తోటలో ఎస్సై దారుణహత్యకు గురయ్యారని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నదెవరో ఈ సంఘటన రుజువు చేస్తుందన్నారు. కలైంజర్ పేరుతో విశ్వవిద్యాలయం ఏర్పాటు బిల్లును గవర్నర్ అంగీకరించకపోవడం విచారకరమని, కొత్త విశ్వవిద్యాలయాలను ప్రారంభించే హక్కు రాష్ట్రానికి ఉందని, ఈ విషయం తెలిసినా గవర్నర్ ఆ బిల్లును రాష్ట్రపతి ఆమోదానికి పంపడం గర్హనీయమన్నారు.డీఎంకే ప్రభుత్వం దక్షిణాది జిల్లాల అభివృద్ధిపై దృష్టి సారించడం లేదని ఆరోపించిన వారంతా విన్‌ఫాస్ట్ కార్ల కర్మాగారం ప్రారంభం, పెట్టుబడిదారుల సదస్సులో పలు కంపెనీలతో ప్రభుత్వం అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడం చూసి విస్తుపోతు న్నారన్నారు. గత నాలుగేళ్లలో రాష్ట్రం 11.19 శాతం ఆర్థికాభివృద్ధి సాధించినట్లు కేంద్ర ప్రభుత్వమే ప్రకటించిందని,ఈ విషయం కేంద్ర మంత్రి ఎల్.మురుగన్‌కు తెలియకపోవడం వింతగా ఉందన్నారు. విదేశీ పెట్టుబడుల సమీకరణ ద్వారా రాష్ట్రానికి అందిన నిధులను వివరాలను చెప్పాలని మురుగన్ డిమాండ్ చేయడం కూడా విడ్డూరంగా ఉందని, విదేశాల నుండి వచ్చే నిధులు కేంద్ర ప్రభుత్వ పరిశీలించిన మీదటే రాష్ట్రానికి అందుతాయన్న విషయం కూడా ఆయనకు తెలియదా అని స్పీకర్ అప్పావు ప్రశ్నించారు.

## బ్రిటీష్ కాలం నాటి స్లోచ్ హ్యాట్స్ స్థానంలో తెలంగాణ స్టయిల్ పీక్ క్యాప్స్



**కర్ణాటక :** కర్ణాటక పోలీసులు తమ తలపై ధరించే టోపీలు మారనున్నాయి. ప్రస్తుతం కర్ణాటక పోలీసులు ధరిస్తున్న బ్రిటిష్ కాలం నాటి స్లోచ్ హ్యాట్స్ స్థానంలో తెలంగాణ స్టయిల్ నేవీ బ్లూ పీక్ క్యాప్స్ ను తీసుకురానున్నారు. ఈ నేవీ బ్లూ క్యాప్స్ కంఫర్టుగా, ప్రయోజనకారిగా, మోడరన్ లుక్‌తో ఉంటుంది. ఈ కొత్త మోడల్ క్యాప్‌లకు కర్ణాటక ప్రభుత్వం ఆమోదం తెలిపిందిదాంతో ఇన్నాళ్లూ బ్రిటిష్ కాలంనాటి స్లోచ్ హ్యాట్స్ ధరిస్తున్న కర్ణాటక కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు ఇప్పుడు తెలంగాణ పోలీస్ యూనిఫామ్‌ను ఆధారంగా చేసుకుని డిజైన్ చేసిన తెలంగాణ స్టయిల్ నేవీ బ్లూ పీక్ క్యాప్స్‌ను ధరించనున్నారు. కర్ణాటక ప్రభుత్వం సుదీర్ఘ మంతనాల అనంతరం ఈ డిజైన్‌కు ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, హోంమంత్రి పరమేశ్వర తదితరులు చర్చించి నిర్ణయం తీసుకున్నారు.

# ఫడ్నవీస్, షిండే మధ్య విభేదాలు ఒకే పదవికి రెండు నియామకాలు



**ముంబై:** మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే మధ్య మరోసారి విభేదాలు బయటపడ్డాయి. ఒకే రోజు ఒకే పోస్ట్ కోసం రెండు డిపార్ట్‌మెంట్లు వేర్వేరుగా ఉత్తర్వులు జారీ చేశాయి. బృహన్ ముంబై విద్యుత్ సరఫరా, రవాణా (బెస్ట్) సంస్థ కార్మిక సంఘం నిరసన చేపట్టింది. ఈ నేపథ్యంలో జూలై 31న జనరల్ మేనేజర్ ఎస్వీఆర్ శ్రీనివాస్ పదవీ విరమణ చేశారు. దీంతో బెస్ట్ జనరల్ మేనేజర్ పదవి భర్తీ కోసం ఆగస్టు 5న మహారాష్ట్ర ప్రభుత్వం రెండు వేర్వేరు నియామక ఉత్తర్వులు జారీ చేసింది. ఒకే పదవికి ఇద్దరు అధికారులను నియమించింది.కాగా, డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని పట్టణాభివృద్ధి శాఖ తొలుత అశ్విని జోషిని బెస్ట్ కొత్త జనరల్ మేనేజర్‌గా నియమించింది. కొన్ని గంటల తర్వాత సీఎం ఫడ్నవీస్ నేతృత్వంలోని జనరల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఐఏఎస్ అధికారి ఆశిష్ శర్మను అదే పదవికి నియమిస్తూ మరో సర్క్యులర్ జారీ చేసింది. దీంతో ఫడ్నవీస్, షిండే మధ్య విభేదాలున్నట్లు మరోసారి బయటపడింది.మరోవైపు ఈ గందరగోళంపై సీఎం ఫడ్నవీస్ వివరణ ఇచ్చారు. బెస్ట్‌కు సంబంధించి తాను నిర్ణయాలు తీసుకోనని, బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) తీసుకుంటుందని తెలిపారు. ఆ తర్వాత షిండే నేతృత్వంలోని పట్టణాభివృద్ధి శాఖ కూడా దీనిపై స్పందించింది. జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ ద్వారా రెగ్యులర్ నియామకం జరిగే వరకు అశ్విని జోషికి అదనపు బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొంది.కాగా, బెస్ట్ కొత్త జనరల్ మేనేజర్ నియామకంలో తలెత్తిన ఈ గందరగోళంపై కార్మిక సంఘాలతో పాటు ప్రతిపక్షాలు మండిపడ్డాయి. సీఎం ఫడ్నవీస్, డిప్యూటీ సీఎం షిండే మధ్య నెలకొన్న విభేదాలను ఇది స్పష్టం చేసిందని విమర్శించాయి.

## డేంజర్ మార్క్‌ను దాటిన యమునా నది ప్రవాహం ఆందోళనలో ఢిల్లీ వాసులు



**ఢిల్లీ:** ఢిల్లీలో యమునా నది నీటి ప్రవాహం –డేంజర్ మార్క్ ను దాటింది. గత కొన్ని రోజులుగా ఢిల్లీకి ఎగువన ఉన్న హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో కురుస్తున్న భారీ వర్షాలకు యమునా నదికి వరద పోటెత్తుతోంది. పాత రైల్వే బ్రిడ్జి వద్ద యమునా నది నీటిమట్టం 204.50 మీటర్ల ప్రమాద స్థాయిని దాటింది. గురువారం ఉదయం 8 గంటల సమయానికి నదిలో నీటి మట్టం 204.88 మీటర్లుగా ఉందని అధికారులు తెలిపారు.నదిలో నీటి ప్రవాహం పెరగడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వరద పరిస్థితిని ఎదుర్కొనేందుకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హర్యానాలోని హత్నికుండ్ బ్యారేజీ నుంచి ప్రతి గంటకు పెద్ద ఎత్తున నీటిని విడుదల చేయడం వల్ల యమునా నదిలో ప్రవాహం పెరుగుతోందని అధికారులు తెలిపారు. ఉదయం 6 గంటల సమయానికి గరిష్టంగా 61 వేల క్యూసెక్కుల నీరు యమునా నదికి వచ్చి చేరినట్లు పేర్కొన్నారు. యమునా నది నీటిమట్టం ప్రమాదకర స్థాయికి చేరడంతో ఢిల్లీ వాసులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. గతంలో ఓ సారి యమునా నది ప్రమాదకర స్థాయిని మించి ప్రవహించడంతో రాజధాని ప్రాంతం నీట మునిగిన విషయం తెలిసిందే.

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు విడుదలైన నోటిఫికేషన్ నామినేషన్లు ప్రారంభం



**న్యూఢిల్లీ:** ఉపరాష్ట్రపతి ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. సెప్టెంబర్? 9న ఎలక్షన్ నిర్వహించనున్నట్లు తెలిపింది. నామిషన్లు గురువారం నుంచే ప్రారంభమవుతాయని వెల్లడించింది. 21వ తేదీవరకు నామపత్రాలు స్వీకరిస్తామని తెలిపింది. ఈనెల 22న నామినేషన్లను పరిశీలిస్తామని చెప్పింది. నామినేషన్ల ఉపసంహరణకు ఆగస్టు 25 వరకు గడువు ఇచ్చింది.ఉపరాష్ట్ర పతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ జూలై 21న తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆయన పదవీకాలం 2027 ఆగస్టు వరకు ఉన్నప్పటికీ.. ఆరోగ్య కారణాల దృష్ట్యా పదవి నుంచి తప్పుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఈ ఎన్నికకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ రిటర్నింగ్ అధికారిగా, మరో ఇద్దరు అధికారులు ఆయనకు సహాయకులుగా ఉంటారని ఎన్నికల సంఘం తెలిపింది.ఇక ఈ ఎన్నికలో రాజ్యసభ, లోక్‌సభకు చెందిన సభ్యులు ఓటర్లుగా ఉంటారని పేర్కొంది. అయినవారు కూడా ఓటు వేయవచ్చని తెలిపింది. రాజ్యసభలో 233 మంది ఎన్నికైన సభ్యులు 12 మంది నామినేటెడ్ సభ్యులుండగా, లోక్‌సభలో 543 మంది మొత్తం 788 మంది ఓటర్లు. ప్రస్తు తం రాజ్యసభలో ఐదు, లోక్‌సభలో ఒక స్థానం ఖాళీగా ఉంది. ఈ నేపథ్యంలో ఉపరాష్ట్రపతి ఎన్నికలో 782 మంది ఓటు వేయనున్నారు. అందరూ ఓటు వేస్తే గెలిచే అభ్యర్థికి 391 ఓట్లు అవసరమవుతాయి.

## మట్టిదిబ్బలా ధారాలీ గ్రామం



**హర్సిల్:** ఉత్తరాఖండ్‌లోని ధారాలీ గ్రామాన్ని ఖీర్ గంగా నది ముంచెత్తిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ గ్రామం బురద, రాళ్లతో నిండిపోయింది. ఆకస్మిక వరదలు ఆ గ్రామాన్ని నేలమట్టం చేసింది. ఆ ఊరికి చెందిన డ్రోన్ దృశ్యాలను రిలీజ్ చేశారు. ప్రస్తుతం అక్కడ ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, ఐటీబీపీ సిబ్బంది సహాయక చర్యలు చేపడుతున్నారు. భారీ స్థాయిలో విస్తరించుకుపోయిన బురద, రాళ్లను అవసరమైన చోటు తొలిగిస్తున్నారు. నది నీరు ప్రవహిస్తున్న కొన్ని ప్రదేశాల్లో తాత్కాలిక బ్రిడ్జీలు ఏర్పాటు చేశారు. ధారాలీ ఇప్పుడు నిర్జన ప్రదేశంగా మారింది. జలవిలయం కొన్ని హోటళ్లు కొట్టుకుపోవడంతో టూరిస్టులను తరలిస్తున్నారు. క్లౌడ్‌బస్ట్, కొండచరియల వల్ల .. అనేక మంది గల్లంతు అయ్యారు. అయితే ఇప్పటి వరకు 70 మందిని రెస్క్యూ చేశారు. 50 మంది మిస్సింగ్‌లో ఉన్నారు. అత్యాధునిక పరికరాల ద్వారా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.ఉత్తరకాశీ, ధారాలీ మధ్య ఉన్న గంగోత్రీ హైవేపై పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి. శరవేగంగా ఆ పనులు సాగుతున్నాయి. పాపర్‌గాడ్, భట్వారి మధ్య క్లౌడ్‌బస్ట్ వల్ల రోడ్డు కొట్టుకుపోయింది. గంగనాని వద్ద కూడా బ్రిడ్జ్ కొట్టుకుపోయింది. అక్కడ కూడా పునరుద్ధరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. రెస్క్యూ ఆపరేషన్ కోసం భారతీయ వైమానిక దళం.. చినూక్ హెవీలిఫ్ట్ చాపర్లను వాడుతున్నది. జలవిలయం వల్ల భారీ నష్టం జరిగినట్లు ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ థామీ తెలిపారు. క్లౌడ్‌బస్ట్, భారీ వర్షం వల్ల నష్టం తీవ్రంగా ఉన్నట్లు చెప్పారు. కొండచరియలు విరిగిపడడం వల్ల రోడ్డు పూర్తిగా ధ్వంసమైందన్నారు. ఘటన జరిగిన రోజే 190 మందిని రక్షించామని, ప్రస్తుతం 274 మందిని కాపాడినట్లు తెలిపారు.ఐటీబీపీ అసిస్టెంట్ కమాండెంట్ సురేశ్ యాదవ్ మాట్లాడుతూ.. ఆరంభంలో గంగోత్రీ వైపు ఉన్న వారిని రక్షించామని, గ్రామానికి చెందిన 8 మంది మిస్సింగ్‌లో ఉన్నట్లు చెప్పారు. బీహార్, నేపాల్‌కు చెందిన 40 మంది ఆచూకీలేరన్నారు. గంగోత్రీలో నిలిచిపోయిన 300 మందిని రెస్క్యూ చేసినట్లు చెప్పారు. ఇండియన్ ఆర్మీ ఇంజినీర్ రెజిమెంట్ కెప్టెన్ గురుప్రీత్ సింగ్ మాట్లాడుతూ..బాడీలను గుర్తించేందుకు మెషీన్లు తీసుకురానున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు అయిదు మృతదేహాలను గుర్తించామని, రెస్క్యూ ఆపరేషన్‌లో 300 మంది ఆర్మీ సిబ్బంది ఉన్నట్లు తెలిపారు. బీఆర్వోకు చెందిన అమిత్ కుమార్ మాట్లాడుతూ.. తమకు నాలుగు మెషీన్లు ప్రస్తుతం ఆపరేషన్‌లో పాల్గొన్నట్లు చెప్పారు. ఇంకా 40 ఇండ్ల వరకు శిథిలాల్లో ఉన్నాయని, అవి పూర్తిగా డ్యామేజ్ అయ్యాయని, 175 మందిని బీఆర్వో రెస్క్యూ చేసిందన్నారు.

## ఈ-ఆధార్ యాప్ అభివృద్ధిపై దృష్టి పెట్టిన కేంద్ర ప్రభుత్వం



డిజిటలీకరణ దిశగా కేంద్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. ఆధార్ సేవలను మొబైల్ ద్వారా అందించేందుకు ఓ కొత్త యాప్ అభివృద్ధిపై కేంద్రం దృష్టిపెట్టినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఈ-ఆధార్ పేరిట ఈ మొబైల్ అప్లికేషన్‌ను అందుబాటులోకి తేనున్నారు. దీని ద్వారా పౌరులు తమ పేరు, అడ్రస్, పుట్టిన తేదీ, మొబైల్ నంబర్ తదితర సాధారణ వివరాలను స్మార్ట్ ఫోన్‌ల ద్వారానే ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవచ్చు. ఆధార్ వివరాల అప్‌డేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు ఈ యాప్‌ను అభివృద్ధి చేస్తున్నట్టు తెలుస్తోంది.ఈ యాప్ అందుబాటులోకి వస్తే ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ సెంటర్‌కు పౌరులు వెళ్లాల్సిన అవసరం చాలా వరకూ తగ్గుతుందని యూఐడీఏఐ వర్గాలు చెబుతున్నాయి. స్మార్ట్ ఫోన్ సాయంతో యూజర్లు రోటీన్ వివరాలను సులువుగా అప్‌డేట్ చేసుకోవచ్చు. యూజర్లకు అత్యంత అనుకూలంగా ఉండేలా యాప్ ఇంటర్‌ఫేస్‌ను డిజైన్ చేస్తున్నారు. ఇది అందుబాటులోకి వస్తే భారీ క్యూలల్లో నిలబడటం, పేపర్‌వర్క్, వివరాల అప్‌డేషన్‌లో అనవసర జాప్యం వంటి చిక్కులన్నీ తొలగిపోతాయి. యాప్ అందుబాటులోకి వచ్చాక యూజర్లు కేవలం తమ బయోమెట్రిక్ వివరాల (ఐరిస్, ఫింగర్ ప్రింట్స్) అప్‌డేషన్ కోసమే ఆధార్ కేంద్రాలను సందర్శించాల్సి ఉంటుంది.ఈ యాప్‌లో కృత్రిమ మేధను కూడా జోడించడం మరో హైలైట్ అని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. వెళ్లాల్సిన అవసరం చాలా వరకూ తగ్గుతుందని యూఐడీఏఐ వర్గాలు చెబుతున్నాయి. స్మార్ట్ ఫోన్ సాయంతో యూజర్లు రోటీన్ వివరాలను సులువుగా అప్‌డేట్ చేసుకోవచ్చు.ఫేస్ ఐడీ టెక్నాలజీని కూడా జోడించనున్నారు. దీంతో, ఆధార్ సేవలు పొందడం మరింత సులభతరం కావడంతో పాటు ఐడీ ఫ్రాడ్ నుంచి పూర్తి రక్షణ లభిస్తుంది. ఇక అప్‌డేషన్ ప్రక్రియలో భాగంగా ఇతర ప్రభుత్వ డేటాబేస్‌ల నుంచి సంబంధిత డాక్యుమెంట్స్‌ను సేకరించగలిగేలా ఈ యాప్‌ను డిజైన్ చేస్తున్నారు. పాన్ డేటాబేస్, పాస్‌పోర్టు ఆఫీస్, డ్రైవింగ్ లైసెన్స్ రిజిస్ట్రీ, పీడీఎస్ రేషన్ కార్డు సిస్టమ్, ఎమ్ఎన్ఆర్ఈజీఏ రికార్డ్స్‌తో యూజర్ సమర్పించిన వివరాలను సరిపోల్చాక అప్‌డేషన్ పూర్తయ్యేలా ఈ యాప్‌ను రూపొందిస్తున్నట్టు తెలుస్తోంది. నివాస ధ్రువీకరణ కోసం విద్యుత్ బిల్లులను ఈ యాప్ ద్వారా ఆమోదిస్తారు.ఆధార్ ఆధారిత సేవలను మరింత సులభతరం చేసేందుకు ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ విస్తృత స్థాయి కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా ఈ యాప్ అభివృద్ధిపై దృష్టి పెట్టింది. ఈ యాప్ అందుబాటులోకి వస్తే గ్రామీణ ప్రాంతాల్లోని వారికి ఆధార్ మరింత సులభతరం అవుతాయని నిపుణులు చెబుతున్నారు.

## విజయ్‌కాంత్ ఫొటో ఏ పార్టీ వాడకూడదు డీఎండీకే ప్రధాన కార్యదర్శి ప్రేమల



**చెన్నై:** డీఎండీకే వ్యవస్థాకులు దివంగత విజయ్‌కాంత్ ఫొటోను ఏ రాజకీయ పార్టీ వాడకూడదని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రేమలత హెచ్చరించారు. జిల్లాస్థాయిలో డీఎండీకే బలోపేతం కోసం ప్రేమలత రాష్ట్రవ్యాప్త పర్యటన ప్రారంభించారు. బుధవారం వేలూరులో ఆమె మీడియాతో మాట్లాడుతూ, రాజకీయ పార్టీలు విజయ్‌కాంత్ ఫొటో లు వాడకూడదని,ఎన్నికల సమయంలో కూటమి ఏర్పడినట్లయితే వాడుకోవ డంలో తమకు ఎలాంటి అభ్యంతరం ఉండదన్నారు. అయితే సినిమాలకు ఇది వర్తించదన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, దీనిని సక్రమైన దారిలో తీసుకెళ్ళడంలో ముఖ్యమంత్రి స్టాలిన్ విఫలమైయ్యారన్నారని ఆమె ఆరోపించారు.

## త్వరలో ట్రంప్, పుతిన్ భేటీ ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు సాధ్యమా



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో త్వరలో ఒక సమ్మిట్‌లో భేటీ కానుంది. ఈ వార్త క్రెమ్లిన్ నుంచి వచ్చింది. కానీ ఈ భేటీ ఎక్కడ, ఎప్పుడు జరుగుతుందన్నది మాత్రం ఇంకా సస్పెన్స్‌లోనే ఉంది. కానీ, వచ్చే వారంలో ఈ భేటీ జరిగే అవకాశం ఉందని క్రెమ్లిన్ సలహాదారు యూరి ఉషాకోవ్ అన్నారు. రష్యా, అమెరికా బృందాలు కలిసి ఈ సమావేశం కోసం ప్లాన్ సిద్ధం చేస్తున్నాయి.యుద్ధం ఆపేందుకు..ఎందుకంటే, రష్యా-ఉక్రెయిన్ మధ్య నాలుగేళ్లుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలకాలని ట్రంప్ గట్టిగా ప్రయత్నిస్తున్నారు. బుధవారం ట్రంప్ తన సన్నిహితులతో ఒక కాల్‌లో ఈ సమ్మిట్ గురించి చర్చించారు. అందులో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ కూడా ఉన్నారు. ట్రంప్ ఈ కాల్‌లో చాలా పాజిటివ్‌గా మాట్లాడారని, యుద్ధాన్ని ఆపేందుకు ఒక ఒప్పందం కుదిరే అవకాశం ఉందని చెప్పారట.ముగ్గురూ కలిసిఅయితే ఈ సమావేశంలో ఏం జరగబోతోంది? ట్రంప్ టీమ్ నుంచి స్టీవ్ విట్‌కాఫ్ అనే ప్రతినిధి పుతిన్‌తో దాదాపు మూడు గంటలు మాట్లాడారు. ఈ చర్చల్లో ఒక ఆసక్తికరమైన ప్రతిపాదన వచ్చింది. పుతిన్, ట్రంప్, జెలెన్స్కీ ముగ్గురూ కలిసి ఒక ట్రైలాటరల్ మీటింగ్ చేయాలని.. కానీ, ఇంకా ఈ ఆలోచనపై స్పందించలేదన్నారు. ప్రస్తుతానికి పుతిన్-ట్రంప్ ద్వైపాక్షిక భేటీపైనే ఫోకస్ చేస్తున్నట్లు చెప్పారు.భూభాగాల గురించి..ట్రంప్ ఇంకా ఏం చెప్పరంటే, పుతిన్, జెలెన్స్కీలతో తాను త్వరలోనే మాట్లాడే అవకాశం ఉందన్నారు. శాంతి చర్చలకు మంచి ఛాన్స్ ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ఆలోచన కూడా పంచుకున్నారు. భూ భాగాల గురించి చర్చించడం ద్వారా శాంతి ఒప్పందం కుదరవచ్చని.. అంటే, కొన్ని భూభాగాలను ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని భావిస్తున్నట్లు తెలిపారు.ఒప్పందం కుదురుతుందా..అయితే, ఈ ఒప్పందం అంత ఈజీ కాదు. రష్యా ఆయిల్ కొనే దేశాలపై ట్రంప్ సెకండరీ టారిఫ్‌లు విధిస్తామని బెదిరించారు. శుక్రవారం లోపు యుద్ధాన్ని ఆపకపోతే ఈ ఆంక్షలు అమల్లోకి వస్తాయన్నారు. ఇది రష్యాపై ఒత్తిడి పెంచే ప్రయత్నంలా కనిపిస్తోంది. ఈ భేటీ ఫలితంగా ఉక్రెయిన్ యుద్ధం ఆగిపోతుందా? శాంతి ఒప్పందం కుదురుతుందా? ఇవన్నీ తెలియాలంటే మాత్రం ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.

# స్వామినాథన్ సూచనలకు విలువేదీ?

ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ శతజయంతి జరుపుకుంటున్న వేళ ఆయన సూచించిన అనేక విషయాలను మననం చేసుకుని,వాటిని అనుసరించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.దేశంలో వ్యవసాయం గుడ్డెద్దు చేల్లో పడ్డ చందంగా మారింది. విపరీతమైన రసాయన ఎరువుల వాడకం వల్ల భూసారం తగ్గుతోంది. మనుషుల్లో రోగాలకు కారణం అవుతోంది. ఎరువులన్నీ మనుషుల్లో నిక్షిప్తం అయి కొత్త రోగాలను కొని తెచ్చుకుంటున్నాం. క్యాన్సర్ లాంటి వ్యాధులను ఆహ్వానిస్తున్నాం. ఈ క్రమంలో వ్యవసాయాన్ని సేంద్రియం వైపు మళ్లించాలి. అలాగే రైతులకు అసవరమైన సేంద్రియ పద్దతులను అందుబాటులోకి తీసుకుని రావాలి. వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లకు హామీ ఇవ్వాలి. ప్రజలకు ఆహార ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకుని రావాలి. సేంద్రియ ఉత్పత్తులను విదేశాలకు విరివిగా ఎగుమతి చేసుకునేలా చేయాలి. ఇందుకు పాలకులు ప్రతినబూని పనులు చేపట్టాలి. వ్యవసాయాన్ని పండగ చేయాలంటే ఇవి మాత్రమే చేయాలి. అంతేగానీ కబుర్లు చెప్పడం మానాలి. దేశ ఆహార భద్రతకు కీలకమైన, వ్యవసాయ రంగాన్ని ప్రభావితం చేసిన వారిలో ప్రొఫెసర్ స్వామినాథన్ ఒకరు. స్వామినాథన్‌ను హరిత విప్లవ పితామహుడిగా పిలుస్తున్నాం. కాని ఆయన తరచుగా వ్యవసాయ రంగం అభివృద్ధికి, రైతుల అభివృద్ధికి సూచించిన సలహాలను విస్మరిస్తూ వచ్చాం. జాతీయ రైతు కమిషన్ చైర్మన్‌గా స్వామినాథన్ ప్రభుత్వాల ముందుంచిన నివేదికలు చాలా విలువైనవి. వాటిని అమలు చేస్తామని అంటున్న పాలకులు వాటి జోలికి పోవడం లేదు. ఊకదంపుడు ఉపన్యాసాలు, రుణమాఫీలు,రైతుబంధు వంటి పథకాలతో మభ్యపెడు తున్నారు. ఆయన 2005-2006 సంవత్సరాల్లో ప్రభుత్వం ముందుంచిన సమగ్ర జాతీయ రైతు కమిషన్ నివేదికలు పాలకుల పక్షపాత వైఖరిని బహిర్గతం చేశాయి. అనేకమంది రైతులు తమ ఆందోళనలో తరచూ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని కోరుతున్నారు. విచ్చలవిడి రసాయనాల వాడకం, యంత్రాల వినియోగం వలన జరుగుతున్న నష్టాల్ని 1968 సైన్స్ కాంగ్రెస్ స్థాయిలోనే వివరించారు. స్వామినాథన్ రాజ్యసభ సభ్యుడిగా మహిళా రైతుల హక్కుల గురించి, పటిష్ట వ్యవసాయ రంగ అభివృద్ధి గురించి, సమగ్ర భూ, రైతు రక్షణ అంశాలతో ముడిపడిన సంస్కరణల విషయాల్ని ప్రస్తావించారు. మహిళా రైతులకు భూ వనరు, ప్రభుత్వ పథకాల విస్తరణకు తగిన చట్టాల్ని ప్రవేశ పెట్టిన ఘనత స్వామినాథన్‌ది. వ్యవసాయ సాంకేతికాల విస్తరణ, ఉత్పత్తి పరంగా ప్రభుత్వ పాత్ర పెరగాలని, ప్రభుత్వేతర సంస్థల ద్వారా రైతులకివ్వబడే సాంకేతికాల పరంగా, నియంత్రణ జరగాలని చట్ట సభలో వ్యక్తపరిచారు. ముఖ్యంగా కృత్రిమ జన్యు మార్పిడి ద్వారా జరిగిన సాంకేతికాల్ని విశ్లేషించి, పరిశోధించకుండా విస్తరింప చేయ కూడదని చెప్పారు. స్వామి నాథన్ తన 98 ఏళ్ల జీవితంలో అనేక వైవిధ్యమైన విజయాలను అందుకున్నారు. అదే సమయంలో అసంబద్ధ విమర్శలనూ ఎదుర్కొ న్నారు. స్వామినాథన్ దేశ ముఖ్య ఆహార పంటలైన గోధుమ, వరి వంటి వ్యవసాయాల్ని మలుపు తిప్పారు. స్వామినాథన్ తన కుటుంబ నేపథ్యమైన వైద్య వృత్తిని చేపట్టకుండా కీలకమైన వ్యవసాయ రంగాన్ని ఎన్నుకోవటమే దేశీయ వ్యవసాయంపై ఆయనకున్న ఆసక్తిని గుర్తించాలి. వ్యవసాయ-జన్యు శాస్త్రవేత్తగా నైపుణ్యత పొందటమే గాకుండా దేశీయ వ్యవసాయానికి విలువైన సూచనలు చేశారు. ప్రఖ్యాత విదేశీ సంస్థల్లో, గుర్తింపు పొందిన శాస్త్రవేత్తల నేతృత్వంలో ఐరోపాలో పని చేసి, అక్కడే ఉండకుండా భారతదేశం రావటమే స్వామినాథన్ దేశభక్తికి నిదర్శనం. ఆయన దేశ ఉన్నత వ్యవసాయ పరిశోధనా మండలి నిర్దేశకుడిగా ఎదగటం విలువైన విషయం. కేంద్ర ప్రభుత్వ ముఖ్య వ్యవసాయ సలహాదారుగా ప్రముఖ పాత్ర వహించారు. దేశ ఆహార భద్రతకు కీలకమైన గోధుమ పంట సాగును మలుపు తిప్పేందుకు కృషి చేసి ఎందరో శాస్త్రవేత్తల్ని, విద్యావేత్తల్ని తయారుచేశారు. సమాంత రంగా ఆసియా దేశాల మూల వరి వంగడాల ప్రభావాలతో మార్చ బడిన వారి వ్యవసాయాన్ని మలుపు తిప్పారు. ఫలితంగా 1980-85 నాటికి దేశంలో తిండిగింజల ఉత్పత్తి ఐదు రెట్లు పెరిగింది. సమాంతరంగా వివిధ ఆహార పంటలు, వ్యవసాయ ఉప వృత్తుల ఉన్నతికి తగిన మానవ వనరును రూపొందించగలిగిన సంస్థలెన్నో ఏర్పడ్డాయి. అనేక ఆసియా, ఆఫ్రికా దేశాల వ్యవసాయ పరిశోధ నారంగ ప్రగతికి తోడ్పడ్డారు. చైనా, వియత్నాం, ఆఫ్ఘనిస్థాన్, మయన్మార్ వంటి దేశాల పరిశోధనా రంగ ప్రగతికి తోడ్పాటు నిచ్చారు. చైనా నెలకొల్పిన వ్యవసాయ వ్యవస్థ ప్రత్యేకతను గుర్తించారు. స్వామినాథన్‌ను అనేక విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి. అలానే, అనేక సంస్థలు, వ్యక్తులు పురస్కాలిచ్చారు. ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి ద్వారా ఆయన మొదటి 'ప్రపంచ ఆహార పురస్కారం' పొందటం విశేషం. మరణానంతరం భారత రత్న కూడా ఇచ్చారు. భారతదేశం హరిత విప్లవ వరవడిలో నష్టపోయిన, స్థానిక చిరుధాన్య పంటల అభివృద్ధికి తన సంస్థ ద్వారా కృషి సల్పారు. అలానే వ్యవసాయ అనుబంధ వృత్తిగా ఉన్న మత్స్యకారులు అభివృద్ధికి తగిన పథకాలను రూపొందించి దక్షిణ భారతదేశ తీర ప్రాంతంలో పరిశోధనలు, విస్తరణ కార్యక్రమాలు నిర్వహించారు. మడ అడవుల్ని రక్షించి జలజీవాల మనుగడను కాపాడే పథకాలను అమలు చేశారు. ఆహార భద్రత పథకాల అమలు విషయంలో ప్రభుత్వాల ఆచరణ అంశాలను విశ్లేషించగల శాఖల్ని నిర్వహించారు. జీవిత చివరి దశలో జాతీయ రైతు కమిషన్ బాధ్యుడిగా, భారతదేశ రైతులకు తగిన సంస్కరణలను ముఖ్యంగా ఆదివాసీలకు, చిన్న సన్నకారు వృత్తిదారుల అభివృద్ధికి తగిన విధంగా సూచనలివ్వటం గర్వించదగిన విషయమని చెప్పుకొన్నా రు. అఖిల భారత కిసాన్ సభ నాయకులతో కలిసి, తను ఆశి చిన ప్రభుత్వాల వైఖరిలో రావాల్సిన మార్పుల్ని వ్యక్తపరిచారు. పరోక్షంగా భూసారం, పర్యావరణం కాపాడబడాలంటే, దున్నే వారికే భూమి, సాగునీటి వనరు ఉండాలని వివరించారు. పంట భూములు వ్యవసాయేతర రంగాలకు, సంస్థలకు మరల్చకూడదని సూచించారు. వ్యవసాయ రక్షణకు ప్రత్యేక వ్యవసాయ మండళ్లను రూపొందించాలని సూచించారు.

# జస్టిస్ యశ్వంత్‌వర్మకు చుక్కెదురు

**• పిటిషన్‌ను కొటటేసిన సుప్రీం ధర్మాసనం • పార్లమెంట్‌లో అభిసంసనకు మార్గం సుగమం**

**న్యూఢిల్లీ,ఆగస్ట్7:** అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తనపై నిర్వహించిన అంతర్గత దర్యాప్తు నివేదికను సవాలు చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టేసింది. తాజాగా సుప్రీంకోర్టు నిర్ణయంతో పార్లమెంట్‌లో ఆయనపై అభిశంసన చేపట్టేందుకు మార్గం సుగమమైంది. జస్టిస్ వర్మను విధుల నుంచి తొలగించాలని నాటి సీజేఐ సంజీవ్‌ఖన్నా రాష్ట్రపతి, ప్రధానికి సిఫార్స్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా జస్టిస్ వర్మ పిటిషన్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, ఏజీ మాషితో కూడిన ధర్మాసనం వాదనలు విన్నది. అనంతరం జస్టిస్ వర్మ పిటిషన్‌ను సమర్థించలేమని తేల్చిచెప్పింది. తన ఇంట్లో భారీ మొత్తంలో లెక్కలో లేని సొమ్ము బయట పడిన కేసులో భారీ మొత్తంలో నగదు బయటపడటంతో ఆయన్ను తొలగించాలని సదరు నివేదిక సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. జస్టిస్ వర్మ పక్షాన వాదనలు వినిపించేందుకు సీనియర్ న్యాయవాదులు



కపిల్ సిబల్, ముకుల్ రోహత్గి హాజరయ్యారు. ఆయన అంతర్గత కమిటీ- విచారణలో పాల్గొన్న తీరు, ఆ తర్వాత అసలు కమిటీ సామర్థ్యాన్ని ప్రశ్నించడాన్ని తాము పరిగణనలోకి తీసుకొన్నట్లు- పేర్కొంది. ఆయన రిట్ పిటిషనే విచారణకు అనర్హమని తేల్చింది. నాటి చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా, ఆయన ఏర్పాటు- చేసిన అంతర్గత కమిటీ ఒక్క ఫొటోలు, వీడియోల అప్‌లోడ్ విషయంలో తప్పించి.. మిగిలిన అంశాల్లో చట్టాన్ని పూర్తిగా అనుసరించారని తేల్చిచెప్పింది. ఇక ఫొటోలు, వీడియోల విషయాన్ని జస్టిస్ వర్మ పిటిషన్ అభ్యంతరం చెప్పకపోవడంతో.. దానిని పట్టించుకోమని బెంచ్ పేర్కొంది. ఇక అదే సమయంలో జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ న్యాయవాది మాథ్యూ దాఖలు చేసిన ఓ రిట్ పిటిషన్‌ను కూడా కొట్టేసింది. ఈ ఏడాది మార్చి 14న దిల్లీలోని జస్టిస్ యశ్వంత్‌వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చోటుచేసుకోగా.. ఈ ఘటనలో భారీ మొత్తంలో కాలిన నోట్ల కట్టలు బయటపడటం కలకలం రేపింది. ఈ ఘటన అనంతరం మార్చి 28న సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ యశ్వంత్‌వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసి.. ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించొద్దని సూచించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. ఈ కమిటీ- దీనిపై విచారణ జరిపి నివేదిక సమర్పించింది. అందులో.. డబ్బు బయటపడిన మాట వాస్తవమేనని నిర్ధరించింది. ఆ సొమ్ములున్న స్టోర్‌రూమ్ నియంత్రణ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జస్టిస్ వర్మ లేదా అతని కుటుంబసభ్యుల అధీనంలోనే ఉందని పేర్కొంది. దీనికి సంబంధించి బలమైన ఆధారాలు ఉన్నట్లు- వెల్లడించింది. అసలు ఈ నోట్లను జస్టిస్ వర్మ లేదా ఆయన కుటు-ంబసభ్యుల స్టోర్‌రూమ్‌లో ఉంచడం అనుమానాస్పదంగా ఉందని అభిప్రాయపడింది. కాలిపోయిన నోట్లు చిన్న నోట్లు లేదా తక్కువ మొత్తం కాదని వెల్లడించింది. అలహాబాద్ హైకోర్టు జస్టిస్‌గా ఉన్న వర్మను విధుల నుంచి తొలగించడానికి ఈ ఆధారాలు సరిపోతాయని కమిటీ అభిప్రాయపడింది.

# మనమూ తగ్గేదేలే అనాల్సిందే

**• అమెరికా దిగుమతులపై 50 శాతం సుంకాలు విధించాల్సిందే**

**• కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ వెల్లడి**



**న్యూఢిల్లీ,ఆగస్ట్7:** భారత్‌పై ట్రంప్ 50 శాతం సుంకం విధించారు. ఆగస్టు 27 నుంచి కొత్త టారిఫ్ అమల్లోకి రానుంది. కొత్త టారిఫ్ కారణంగా పలు రంగాలు ఘోరంగా దెబ్బతినే సూచనలు కనిపిస్తున్నాయి. మొట్టమొదటిగా వస్త్రాలు, ఆటో రంగం, సముద్ర ఫుడ్‌పై తీవ్ర ప్రభావం పడనుంది. తాజాగా ట్రంప్ టారిఫ్‌పై కాంగ్రెస్ ఎంపీ శశథరూర్ స్పందించారు. ట్రంప్ విధించిన సుంకాలకు భారత్ కూడా ప్రతీకారం తీర్చుకోవాలని సూచించారు. అమెరికాతో చర్చలు ఫలించకపోతే అమెరికా దిగుమతులపై కూడా 50 శాతం సుంకాలు విధించాలని.. అప్పుడే ట్రంప్ దిగొస్తారని పేర్కొన్నారు. అయినా మనపై ట్రంప్ ఎందుకు అంత కోపంగా ఉన్నారో తెలియడం లేదన్నారు. చైనాకు 90 రోజులు గడువు ఇచ్చారని.. మనకు మాత్రం 21 రోజులు మాత్రమే ఇచ్చారని గుర్తుచేశారు. మనం కూడా 50 శాతం సుంకం విధిస్తేనే దారిలోకి వస్తారని పేర్కొన్నారు. భారతదేశం ప్రస్తుతం అమెరికా దిగుమతులపై 17 శాతం సుంకాలను విధిస్తోందని.. దానిని 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. మీరు చేస్తే.. మేము చేస్తామన్న ధోరణిలో బెదిరించాలన్నారు. రష్యా దగ్గర చమురు తక్కువగా దొరుకుతుంది కాబట్టే భారత్ కొనుగోలు చేస్తుందని చెప్పుకొచ్చారు. ఏ దేశమైనా అదే పని చేస్తుందన్నారు. ఏ ప్రభుత్వమైనా అన్నదాతలకు నష్టం కలిగించే చర్యలకు పూనుకో కూడదని శశిథరూర్ సూచించారు. భారత్‌పై ట్రంప్ తొలుత 25 శాతం సుంకం విధించారు. అనంతరం రష్యాతో సంబంధం పెట్టు-కున్నందుకు జరిమానాగా మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు- ట్రంప్ హెచ్చరించారు. ఆగస్టు 27 నుంచి అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. అయితే దీన్ని అన్యాయంగా విదేశాంగ శాఖ పేర్కొంది. ఇదిలా ఉంటే అమెరికా బృందం ఈనెలలో భారత్‌లో పర్యటించనుంది

# వైపరీత్యాల సుడిలో దేవభూమి

దేవభూమిగా పేరు పొందిన ఉత్తరాఖండ్ తదితర రాష్ట్రాలు వైపరీత్య వలయాలుగా మారడం శోచనీయం. హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఆకస్మిక వరదల ప్రళయం జనజీవనాన్ని అతలాకుతలం చేస్తోంది. ఉత్తరాఖండ్‌లో మెరుపు వరదలు, క్లౌడ్ బరస్ట్‌ల విపత్తుతో కేరళకు చెందిన 28 మంది పర్యాటకుల బృందం గల్లంతైంది. వీరిలో 20 మంది మహారాష్ట్రలో స్థిరపడిన వారు కాగా, మిగిలిన 8 మంది కేరళలోని వివిధ జిల్లాలకు చెందిన వారుగా గుర్తించారు. ఉత్తరాఖండ్‌లో నాలుగు జాతీయ రహదారులతో సహా 617 రోడ్లు ధ్వంసమయ్యాయి. 130 మందికి పైగా ప్రజలను సహాయక బృందాలు రక్షించాయి. కొండచరియలు విరిగిపడుతున్నాయి. ధరాలీ గ్రామమే వరదలకు కొట్టుకుపోయింది. మరో గ్రామం సుకీ జలమయమైంది. హిమాచల్‌లో ఎడతెరిపి లేని వర్షాల కారణంగా కిన్నౌర్ జిల్లాలో భారీ వరదలు సంభవించడంతో కైలాస్ యాత్ర ట్రెక్కింగ్ మార్గంలో వందలాది మంది యాత్రికులు వరదల్లో చిక్కుకున్నారు. ఐటిబిపి సిబ్బంది స్పందించి 413 మంది యాత్రికులను కాపాడగలిగింది. ఈ విధంగా ఏటా ఈశాన్య భారతంలో జలప్రళయం సంభవించడం, కొండచరియలు విరిగిపడడం, గ్రామాలు నేలమట్టం కావడం తరచుగా జరుగుతోంది. పర్యాటక ప్రాంతాలకు ప్రసిద్ధి చెందిన ఈశాన్య భారతంలో టూరిజం అభివృద్ధి చెంది ఆదాయం బాగా వస్తున్నా పొంచి ఉన్న విపత్తుల నివారణ ప్రణాళికలపై ఆయా ప్రభుత్వాలు శ్రద్ధ చూపించడం లేదు. మూడేళ్ల క్రితం భారీ వర్షాలకు ఈశాన్య రాష్ట్రాల్లో 125 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు కొన్ని వేల మంది ప్రాణాలు కోల్పోయే సరికి పాలనా యంత్రాంగాలు కళ్లు తెరిచి లబోదిబోమనడం





తప్ప ఈ వైపరీత్యాలను ఎలా నివారించగలమో అన్న ప్రయత్నాలు సరిగ్గా జరగడం లేదు.2013 లో కేదార్‌నాథ్ విషాద సంఘటన నుంచి దేశం సరైన గుణపాఠం నేర్చుకోవడం లేదనిపిస్తోంది. ఆనాడు వేలాది గ్రామాలు వరదల్లో దెబ్బతిన్నాయి. 5000 మంది గల్లంతయ్యారు. క్రమబద్ధం లేకుండా సాగే రియల్ ఎస్టేట్ నిర్మాణాలు విధ్వంసాన్ని మరింత తీవ్రం చేశాయి. 2021లో హిమనదీయ సరస్సు విస్ఫోటనంతో వరద ప్రళయం సంభవించి చమోలీ ప్రాంతాన్ని నాశనం చేసింది. అలాగే జోషిమఠ్ విధ్వంసం ప్రళయం సృష్టించింది. టూరిస్టులను ఆకర్షించడానికి నదీ తీర ప్రాంతాల్లో విలాసవంతమైన విల్లాల నిర్మాణం యథేచ్ఛగా సాగుతోంది. ప్రకృతిపరంగా కొన్ని వైపరీత్యాలు జరుగుతుండగా, మానవ కల్పిత చర్యల వల్ల అంతకన్నా ఎక్కువగానే నష్టం జరుగుతోంది. ఈశాన్య రాష్ట్రాల్లో పెరుగుతున్న జనాభాకు తగ్గట్టు మౌలిక సదుపాయాల అభివృద్ధి జరగకపోవడం ప్రధాన లోపం.సౌకర్యాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య నెలకొన్న సంక్లిష్టతపై చర్చలు జరుగుతున్నాయి. ఈ రాష్ట్రాల్లో శాస్త్రీయ విశ్లేషణ అనుసరించి నిర్మాణాలు చేపట్టడం అవసరం. హిమాలయ పర్వత ప్రాంతాల్లో ప్రాజెక్టుల నిర్మాణాలతో అత్యధిక సంఖ్యలో చెట్లను కూల్చి వేస్తున్నారు. 2015 నుంచి 2018 మధ్య కాలంలో 10.76 మిలియన్ చెట్లను కూల్చివేశారు. అరుణాచల్‌లోని భారీ డిబాంగ్ డ్యామ్ నిర్మాణం కోసం 2.7 లక్షల చెట్లను కూల్చివేశారు. డెహ్రాడూన్‌లో ప్రాజెక్టుల కోసం 11,000 చెట్లను కూల్చివేయడానికి ప్రభుత్వ వర్గాలు సిద్ధం కాగా, సుప్రీం కోర్టు అడ్డుచక్రం వేసింది. కొండలను తొలిచి సొరంగాలు నిర్మిస్తున్నారు. రోడ్లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు ఒక ప్రణాళిక లేకుండా సాగే కొండ క్వారీ పనులు ఇవన్నీ కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతున్నాయని జిఎస్ఐ అధ్యయనం పేర్కొంది.గత ఏడాది నైరుతి పవనాల ప్రభావంతో సిక్కిం, అసోం, మణిపూర్, అరుణాచల్‌ప్రదేశ్, త్రిపుర, మిజోరాం, నాగాలాండ్, మేఘాలయాల్లో కుంభవృష్టి సంభవించి ఎక్కడికక్కడ కొండచరియలు విరిగిపడ్డాయి. వేలాది మంది నిర్వాసితులయ్యారు. 34 మంది ప్రాణాలు కోల్పోయారు. అసోంలోని 19 జిల్లాల్లో మూడు లక్షల మంది వరకు వరద బాధితులయ్యారు. ఉత్తరాఖండ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాల నివారణకు బడ్జెట్‌లో మూడోవంతు వెచ్చిస్తోంది. అయినా సరైన ప్రణాళికలు ఆచరణలోకి రావడం లేదు. హిమాలయ పర్వత ప్రాంతాల్లో నేల క్షీణించి కోతకు గురికావడం. జోషిమఠ్, ఉత్తరాఖండ్ ప్రాంతాల్లో విపరీత పరిణామాలు సంభవించడం చర్చనీయాంశం అవుతున్నాయి. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జిఎస్ఐ) ఈ కొండచరియల ప్రమాదాలపై 2020లో అధ్యయనం నిర్వహించింది.దేశంలోని 16 రాష్ట్రాలు, హిమాలయ రీజియన్‌లోని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు, ఈశాన్యంలోని హిమాలయ పర్వత దిగువ భాగాలు, పశ్చిమ కనుమలు ఇవన్నీ కొండచరియలు అకస్మాత్తుగా విరిగిపడడానికి కారణమవుతున్నాయని జిఎస్ఐ తన నివేదికలో హెచ్చరించింది. అలాగే కొండచరియలు విరిగిపడడానికి ఉత్తరాఖండ్ 51 శాతం అనువైన ప్రాంతంగా వాడియా ఇన్‌స్టిట్యూట్ అధ్యయనంలో తేలింది. ప్రపంచంలోనే భూకంపాలు సంభవించే ఆరో ప్రాంతంగా ఈశాన్య ప్రాంతం రికార్డుకెక్కింది. ఈ ప్రాంతాల్లో ఆరు నెలలపాటు భారీగా వర్షాలు కురుస్తుంటాయి.

# బీఆర్ఎస్ నేతల సంచలన కామెంట్స్

# రేవంత్‌రెడ్డి ఆంధ్రా కోవర్టు

**ఏపీకి నీళ్లు ఇచ్చేందుకు బనకచర్లకు ఓకే చెప్పారు**

**- కాళేశ్వరంపై సమగ్ర సమాచారం ప్రజలకు తెలపాలి**

**- ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఏకపక్షం**

**- మాజీ ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, నరేందర్**



**వరంగల్:** తెలంగాణ ప్రజలకు బూటకపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ఆంధ్రా కోవర్టుగా మారి, ఆంధ్రకు నీళ్లు ఇచ్చేందుకు బనకచర్లకు ఓకే చెప్పారని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయభాస్కర్ ఆరోపించారు. గురువారం హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, నన్నపునేని నరేందర్‌లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. కుట్రపూరితంగానే కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు, బీఆర్ఎస్ నేతలపై దుష్ప్రచారం చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత 420 హామీలు, ఆరు గ్యారంటీలు ఇచ్చి అమలు చేతగాక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని దమ్మూ, ధైర్యం ఉంటే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాజ్యాంగంపై ప్రమాణం చేసి సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారని ఆరోపించారు. ఘోష్ కమిషన్ ఇచ్చింది కేవలం నివేదిక మాత్రమేనని, కమిషన్‌కు రాజ్యాంగబద్ధత లేదని, కోర్టు తీర్పు కాదని తెలిపారు. కాళేశ్వరంపై సమగ్ర సమచారం ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ.. కాళేశ్వరంలో మూడు పిల్లర్లు కుంగితే సరిచేయకుండా మొత్తం ప్రాజెక్టునే బద్నాం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజల కోసమే జీవించే నేత కేసీఆర్ రైతాంగం మేలు కోరి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తే కేసీఆర్‌పై కాంగ్రెస్ పార్టీ కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నదని విమర్శించారు. కాళేశ్వరం వేదికగా ప్రజా గొంతుకలను ప్రజాస్వామ్య వాదులను ఏకం చేసి కాళేశ్వరం ప్రయోజనాలు ప్రపంచానికి చాటి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్లు చెన్నం మధు, సంకు నర్సింగరావు, బీఆర్ఎస్ నాయకులు జనార్ధన్ గౌడ్, పులి రజినీకాంత్, హరి రమాదేవి, నయీమొద్దీన్, జానకీ రాములు, వినిల్‌రావు, దేవమ్మ, తస్లీమా, ఇస్మాయిల్, ఖలీల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుడిని వాటర్ బాటిల్‌తో కొట్టిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి



**హైదరాబాద్, ఆగస్టు 7:** తెలంగాణలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం కొనసాగుతూనే ఉంది. అయితే, పలు చోట్ల ఘర్షణ పరిస్థితులు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోనూ ఇలాంటి పరిస్థితే చోటు చేసుకుంది. ఆసిఫాబాద్ పట్టణంలోని జనకాపూర్ రైతు వేదిక వద్ద రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం రసాభాసగా మారింది. నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, కాంగ్రెస్ ఇన్‌చార్జి శ్యామ్ నాయక్ మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. మాట మాట పెరిగి.. తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ క్రమంలో సహనం కోల్పోయిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి.. శ్యామ్ నాయక్‌ను వాటర్ బాటిల్‌తో కొట్టింది. ఆయనపైకి వాటర్ బాటిల్ బలంగా విసరడంతో శ్యామ్‌కు దెబ్బ తగిలింది. ఇక్కడే కాదు.. ఇటీవల ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో చాలా చోట్ల జరుగుతున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మె ల్యేలు ఉన్న చోట్ల కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్లుగా మారిపోతుంది. ఇరు పార్టీల నేతల మధ్య ప్రోటోకాల్ వివాదం రచ్చ రేపుతోంది. మొన్నటికి మొన్న కాంగ్రెస్ నేతలు, సబితా ఇంద్రారెడ్డి మధ్య కూడా తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. అంతకుముందు.. మరికొన్ని చోట్ల రేషన్ పంపిణీ కార్యక్రమాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య వాగ్వాదాలు చోటు చేసుకున్నాయి.

# నరాలను పోగులుగా చేసిన నేతన్నల నైపుణ్యానికి సెల్యూట్: కేటీఆర్



**హైదరాబాద్, ఆగస్టు 7 :** చేనేత కళాకారులందరికీ జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు శుభాకాంక్షలు తెలిపారు. మగ్గాలతో అద్భుతాలు సృష్టించే సత్తా మన నేతన్నల సొంతమని ఉద్ఘాటించారు. అగ్గిపెట్టెలో కూడా పట్టే చీరలు నేసే నైపుణ్యం నా తెలంగాణ నేత కార్మికుల ప్రత్యేకత అని అభివర్ణించారు. తరతరాలుగా వస్తున్న వృత్తిని నమ్ముకొని చేనేత ప్రపంచంలో వారికంటూ ఒక సుస్థిర స్థానాన్ని ఏర్పరుచుకున్న నా చేనేత అక్కాచెల్లెళ్లకు, అన్నదమ్ముళ్లకు వందనమని ప్రశంసలు కురిపించారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. సమైక్య పాలనలో సాలెల మగ్గం సదుగులిరిగిందని... బీఆర్ఎస్ హయాంలో నేతన్నలకు పునర్: వైభవం వచ్చిందని మాజీ మంత్రి కేటీఆర్ గుర్తుచేశారు. పనులు లేక, పొట్ట చేతపట్టుకొని సూరత్, భీవండిలకు వలస వెళ్లిన చేనేత కార్మికులను, వినూత్న పథకాలు ప్రవేశపెట్టి తిరిగి తెలం గాణకు రప్పించి, ఉపాధి కల్పించిన ఘనత కేసీఆర్‌దని ఉద్ఘాటించారు. చేనేత మిత్ర, నేతన్నకు చేయూత, నేతన్న బీమా, బతుకమ్మ చీరలు, రుణమాఫీ, పెన్షన్లు వంటి ఎన్నో పథకాలతో నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని నొక్కిచెప్పారు. నరాలను పోగులుగా, తమ రక్తాన్ని రంగులుగా, గుండెలను కండెలుగా మార్చి, చెమట చుక్కలను చీరలుగా మలిచి, మనిషికి నాగరికతను అద్దిన చేనేత కార్మికులందరికీ మాజీ మంత్రి కేటీఆర్ జాతీయ చేనేత శుభాకాంక్షలు తెలిపారు.

# బఫూన్ బెదిరింపులు

## డొనాల్డ్ ట్రంప్‌పై అసదుద్దీన్ ఒవైసీ ఫైర్



**హైదరాబాద్,** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత్ నుంచి తమ దేశానికి వచ్చే దిగుమ తులపై అదనంగా మరో 25 శాతం సుంకాలు విధించడంపై ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ ఆగ్రహం వ్యక్తంచేశారు. ట్రంప్ చేష్టలు ముఖ్య స్థానంలో ఉన్న బఫూన్ బెదిరింపుల్లా ఉన్నాయని ఎద్దేవా చేశారు. భారత ఎగుమతులపై ట్రంప్ ఇప్పటికే 25 శాతం సుంకాలను అమలు చేస్తున్నారని, ఇప్పుడు అదనంగా మరో 25 శాతం సుంకాలు విధించడంతో మొత్తం టారిఫ్స్ 50 శాతానికి చేరాయని అసదుద్దీన్ అన్నారు. ఇది భారతదేశంలోని ఎగుమతిదారులకు, చిరు వ్యాపారాలకు, వాటిలో పనిచేసే ఉద్యోగులకు ప్రమాదకరమని వ్యాఖ్యానించారు. ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యం ఎలా జరుగుతుందో అర్థం చేసుకోకుండా ట్రంప్ అనుసరిస్తున్న వైఖరి దౌత్యం అనిపించుకోదని విమర్శించారు. అదేవిధంగా భారత ప్రభుత్వంపై కూడా అసదుద్దీన్ విమర్శలు గుప్పించారు. ట్రంప్ ఇంత భారీగా సుంకాలు విధిస్తున్నప్పటికీ, ప్రభుత్వంగానీ, ప్రధాని నరేంద్రమోదీ గానీ ఎందుకు మౌనంగా ఉంటున్నారని ఆయన ప్రశ్నించారు. అయితే ట్రంప్ తీరును ప్రధాని మోదీ అప్పటికే ఖండించారు. టారిఫ్‌ల విషయంలో ట్రంప్‌తో రాజీపడే ప్రసక్తేలేదని వ్యాఖ్యానించారు. కాగా రష్యా నుంచి భారత్ ఆయిల్ కొనుగోలు ఆపడంలేదనే కోపంతో ట్రంప్ భారత వస్తువులపై సుంకాలను అదనంగా 25 శాతం పెంచారు.

# రెండేండ్ల కాంగ్రెస్ పాలన ప్రజలను కష్టాల పాలు చేసింది : హరీశ్ రావు



**నర్సాపూర్,ఆగస్ట్7 :** రెండేండ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను కష్టాల పాలు చేసిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఎద్దేవా చేశారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి, కొత్తప్రభాకర్ రెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రైతుల, విద్యార్థుల, నిరుద్యోగులను కష్టాల పాలు చేసిందని అలాగే అక్రమ అరెస్టులు, అక్రమ కేసులు తప్ప ఏమి చేయలేదని మండిపడ్డారు. నాడు కేసీఆర్ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 24 గంటల ఉచిత విద్యుత్ అందించాడని, హామీ ఇవ్వకున్న కళ్యాణలక్ష్మి అందించాడ గుర్తుచేశారు. 200 పెన్షన్‌ను రూ. 1000 చేశాడని, సీలింగ్ ఎత్తేసి నాలుగు కిలోల బియ్యాన్ని ఆరు కిలోలకు పెంచాడని, చెరువులను పునరుద్ధరించాడని, పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చి లక్షలాది ఎకరాలకు నీరు అందించాడన్నారు. అనేక చెక్‌డ్యామ్‌లు నిర్మించాడని అదే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ఏమి చేసిందని ప్రశ్నించారు. పంట కాలువలు తవ్వడానికి ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన కాంగ్రెస్ ప్రభుత్వం పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్‌ల పేరిట కాలయాపన, అక్రమ కేసులు, మీడియాలో లీకులతో కాలం వెల్లబుచ్చారని మండిపడ్డారు. గురువుకు గురుదక్షణ చెల్లించడానికే తండ్లాటకేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హల్దీ వాగుపై 8 చెక్‌డ్యామ్‌లు, మంజీరాపై 8 చెక్‌డ్యామ్‌లు కట్టినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్ దండగా అని అంటున్నాడని..హల్దీ, మంజీరా పరివాహక ప్రాంత మండలాల రైతులను అడుగుతే కాళేశ్వరంతో ఎంత మేలు జరిగిందో చెప్తారని అన్నారు. గురువు గారికి గురుదక్షణ చెల్లించడానికి బనకచర్లకు గోదావరి నీళ్లను జారగోడుతున్నాడని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో కట్టిన ఫ్లై ఓవర్‌లకు రేవంత్‌రెడ్డి రిబ్బన్ కట్టింగులు చేస్తున్నాడే తప్ప, కొత్తగా చేసింది ఏమి లేదని ఎద్దేవా చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులు హైదరాబాద్‌లో 9 నెలల బిల్లులు రాక ధర్నా చేస్తే వారిని అక్రమంగా అరెస్ట్ చేయించారని మండిపడ్డారు. ఊరికే కేసీఆర్‌ని తిట్టడం తప్ప నువ్వు ఏం పనిచేస్తున్నావని మీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తిట్టడం జరిగిందని ఇకనైన బుద్ధి తెచ్చుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఒ ఒక్క హామీని నెరవేర్చలే దన్నారు. ఈ కార్యక్రమంలో లేబర్ వెల్ఫేర్ బోర్డ్ మాజీ చైర్మన్ దేవెందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రా గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, జడ్పీ కో-ఆప్షన్ మాజీ మెంబర్ మన్సూర్, మాజీ ఎంపీపీ వెంకటనర్సిం గరావు, మండలఅధ్యక్షుడు చంద్రశేఖర్‌బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# గువ్వల రాజీనామా స్పందించిన బీఆర్ఎస్




**అచ్చంపేట, ఆగస్ట్ 07:** బీఆర్ఎస్ పార్టీకి అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రాజీనామా చేయడంపై ఆ పార్టీ నేత, మర్రి జనార్ధన్ రెడ్డి స్పందించారు. గురువారం అచ్చం పేటలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తమ్ముడు, సోదరుడు గువ్వల బాలరాజు తాను చెప్పినా.. వినకుండా పార్టీ వీడి వెళ్లారని పేర్కొన్నారు. అలా వెళ్లిన గువ్వల బాలరాజు ఆరు నెలలో పశ్చాతాప పడక తప్పదని ఆయన జోస్యం చెప్పారు. అతడిని బీఆర్ఎస్ పార్టీ రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అలాంటి పార్టీని వీడడం.. కార్యకర్తలను మోసం చేసి వెళ్లి పోవడం పద్ధతి కాదంటూ గువ్వల బాలరాజుకు మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి సూచించారు. గువ్వల బాలరాజు పార్టీ వీడినా.. కార్యకర్తలు మాత్రం ఎవరు పార్టీని విడకుండాఉండడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీ అందరిని అభినందిస్తున్నానన్నారు. మరికొద్ది రోజుల్లో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించడంతోపాటు.. అందుకు సహకరించే బాధ్యత తనదని ఈ సందర్భంగా పార్టీ కేడర్‌కు ఆయన భరోసా ఇచ్చారు. మరికొద్ది రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు సంఘీభావంగా అచ్చంపేట నియోజకవర్గంలోని ముఖ్య కార్యకర్తలతో సన్నాహాక సమావేశాన్ని భారీ స్థాయిలో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ అగ్రనేతలు కేటీఆర్, హరీష్ రావులను తీసుకువస్తానని ఈ సందర్భంగా కేడర్‌కు ఆయన హామీ ఇచ్చారు.

# సృష్టి కేసులో మరో మలుపు డాక్టర్ నమ్రత బ్యాంక్ అకౌంట్లు సీజ్



**సికింద్రాబాద్:** సికింద్రాబాద్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో రోజుకో సంచలన విషయం వెలుగులోకి వస్తోంది. ఇప్పటికే ఈ కేసులో అరెస్టుల సంఖ్య 24కు చేరింది. పోలీసులు దర్యాప్తును మరింత ముమ్మరం చేశారు. విచారణలో భాగంగా అక్రమాల 'సృష్టి' కి కారకురాలైన ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రత నుంచి తాజాగా కీలక విషయాలు రాబట్టారు. డాక్టర్ నమ్రత అక్రమంగా సంపాదించిన సొమ్ముకు సంబంధించిన వివరాలను గుర్తించేపనిలో పడ్డారు. ఇప్పటికే ఏ1 నమ్రతకు చెందిన 8 బ్యాంకు ఖాతాలను పోలీసులు సీజ్ చేశారు. బ్యాంకు లాకర్లు, ఖాతాల్లో సుమారు రూ. 30 కోట్ల విలువైన ఆస్తులను దాచినట్లు దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు. దీంతో 2018 నుంచి ఆమె జరిపిన ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివరాలు ఇవ్వాలని బ్యాంకు అధికారులకు గోపాలపురం పోలీసులు లేఖ రాశారు. సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ కేసులో ప్రధాన నిందిరాలిగా ఉన్న డాక్టర్ నమ్రత పోలీసు కస్టడీలో కీలక వివరాలు వెల్లడించారు. సరోగసి పేరిట 80 మంది శిశువులను విక్రయించినట్లు ఆమె విచారణలో అంగీకరించారు. పేద, గిరిజన కుటుంబాలకు డబ్బాశ చూపి పిల్లలను కొనుగోలు చేశానని.. అనంతరం సంతానం లేని దంపతులకు సరోగసి ద్వారా పుట్టారని చెప్పి లక్షల రూపాయలకు అమ్ముకున్నానని దర్యాప్తులో వెల్లడించారు. కాగా, మహారాష్ట్ర, అహ్మదాబాద్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో పిల్లలను అపహరించే గ్యాంగులతో డాక్టర్ నమ్రతకు సంబంధాలు ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. వీరి నుంచి రూ. 3-5 లక్షలకు శిశువులను కొనుగోలు చేసి.. సరోగసి పేరుతో దంపతులకు రూ. 18 లక్షలు, రూ. 25 లక్షలు, రూ. 50 లక్షలు ఇలా భారీ మొత్తాలకు అమ్ముకున్నట్లు అమ్మినట్లు పోలీసులు గుర్తించారు. అలాగే, సృష్టి క్లినిక్ నుంచి స్వాధీనం చేసుకున్న రికార్డుల ఆధారంగా 200 మంది దంపతుల రిజిస్ట్రేషన్ వివరాలను పోలీసులు సేకరించారు. వీరి వివరాలను రాబట్టే ప్రయత్నంలో నిమగ్నమయ్యారు

# ఇదీ మన రెవెన్యూ అధికారుల పనితీరు బర్త్ సర్టిఫికెట్‌కు దరఖాస్తు చేస్తే



**ఖమ్మం:** బతికుండగానే డెత్ సర్టిఫికెట్ జారీ చేసిన ఘటన కూసుమంచి తహసీల్దార్ కార్యాలయంలో చోటుచేసుకుంది. చేసిన తప్పును సదరు సెక్షన్ అధికారి సరిదిద్దుకోకపోగా తమనే దబాయించి మందలించాడని బాధితులువాపోయారు. బాధితుల కథనం ప్రకారం.. మండలంలోని గట్టుసింగారం గ్రామానికి చెందిన కడారి ఉపేందర్, మమత దంపతులు తమ కూతురు మాదవిద్య జనన సర్టిఫికెట్ కోసం పుట్టిన ఆరునెలల తర్వాత దరఖాస్తు చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులు లేనందున తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కార్యదర్శి చెప్పారు. దీంతో బాలిక తల్లితండ్రులు గత ఏడాది డిసెంబరు 17న బాలిక జనన సర్టిఫికెట్ కోసం తహసీల్దార్ కార్యాలయంలో చలానా కట్టారు. అప్పటినుంచి అవి జతపర్చిన ధృవీకరణ పత్రాలు సరిగా లేవంటూ కాలాయాపన చేశారు. అనంతరం ఆగస్టు నాలుగోతేదీన సర్టిఫికెట్ చేతికందించారు. బాలిక తల్లి పరిశీలించగా బర్త్ సర్టిఫికెట్ బదులు డెత్ సర్టిఫికెట్ జారీచేసినట్లు గమనించింది. ఇదేంటని ప్రశ్నించడంతో వెంటనే లాక్కొన్న సెక్షన్ ఆఫీసర్ దానిని చింపేశాడు. డెత్ బదులు మరల బర్త్ సర్టిఫికెట్ అందించారు. కానీ అందులో ఎక్కడ డెలివరీ అయిన వివరాలు లేకపోవడంతో.. సర్ హాస్పిటల్ వివరాలు నమోదు చేయాలని అడగ్గా దుర్భాషలాడాడు. దీంతో వారు తహసీల్దార్‌ను కలిసేందుకు వెళ్లగా అందుబాటులో లేకపోవడంతో ఇంటికి వెళ్లిపోయారు. ఉన్నతాధికారులు విచారణ జరిపించాలని కోరారు. తహసీల్దార్ రవికుమార్‌ను వివరణ కోరగా తాను బుధవారం కార్యాలయానికి రాలేదని, కోర్టు పనిమీద హైదరాబాద్ వెళ్లానని తెలిపారు. బాలిక తల్లితండ్రులు ఫోన్‌లో విషయం తన దృష్టికి తీసుకవచ్చారని తెలిపారు. పొరపాటు జరిగితే సరిచేసి బర్త్ సర్టిఫికెట్ తిరిగి జారీ చేస్తామని తెలిపారు.

# ఎంత పాపం చేశావ్ రేవంత్ రెడ్డి : పోస్టాఫీసుల వద్ద మహిళల సిగపట్ల

**హైదరాబాద్ :** మహాలక్ష్మి పథకంలో భాగంగా అర్హులైన మహిళలకు ప్రతినెలా రూ. 2500 ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే.. పోస్టాఫీస్‌లో ఖాతా ఉంటేనే రూ. 2500 జమ చేస్తారనే ఓ వార్త సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతుంది. దీంతో ఆడబిడ్డలు ఆయా జిల్లాల్లోని పోస్టాఫీసుల వద్ద బారులు తీరుతున్నారు. అంతేకాదు జుట్లు పట్టి కొట్టుకుంటున్నారు. గత రెండు వారాల నుంచి ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో ఏదో ఒక చోట చూస్తూనే ఉన్నాం. ఈ ఘటనలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఎంత పాపం చేశావ్ రేవంత్ అని కేటీఆర్ మండిపడ్డారు. నిన్నటిదాకా ఆర్టీసీ బస్సుల్లో ఆడబిడ్డల మధ్య కొట్లాట పెట్టావు. ఇప్పుడు.. మహాలక్ష్మి పేరిట మధ్యపెట్టి అక్కచెల్లెళ్ళు జుట్లు పట్టుకుని కొట్టుకునేలా చేస్తావా..? ఇంతకన్నా దుర్మార్గం మరొకటి ఉంటాదా..? అని కేటీఆర్ ధ్వజమెత్తారు.



ఎంత పాపం చేశావ్ రేవంత్ రెడ్డి : పోస్టాఫీసుల వద్ద మహిళల సిగపట్లపై కేటీఆర్మహాలక్ష్మి పథకంలో భాగంగా అర్హులైన మహిళలకు ప్రతినెలా రూ. 2500 ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే.. పోస్టాఫీస్‌లో ఖాతా ఉంటేనే రూ. 2500 జమ చేస్తారనే ఓ వార్త సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతుంది. దీంతో బారులు తీరుతున్నారు. అంతేకాదు జుట్లు పట్టి కొట్టుకుంటున్నారు. గత రెండు వారాల నుంచి చూస్తూనే ఉన్నాం. ఈ ఘటనలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఎంత పాపం చేశావ్ రేవంత్ అని కేటీఆర్ మండిపడ్డారు. నిన్నటిదాకా ఆర్టీసీ బస్సుల్లో ఆడబిడ్డల మధ్య కొట్లాట పెట్టావు. ఇప్పుడు.. మహాలక్ష్మి పేరిట మధ్యపెట్టి అక్కచెల్లెళ్ళు జుట్లు పట్టుకుని కొట్టుకునేలా చేస్తావా..? ఇంతకన్నా దుర్మార్గం మరొకటి ఉంటాదా..? అని కేటీఆర్ ధ్వజమెత్తారు. కోటిమందిని కోటీశ్వరులను చేయడం దేవుడెరుగు కనీసం గ్యారెంటీ కార్డులో పెట్టిన రూ. 2500 మహాలక్ష్మిని హామీని ఇప్పటికైనా నెరవేర్చు. లేకపోతే నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోస్టాఫీసులో మహాలక్ష్మి పథకం కోసం మొదలైన ఇలాంటి ఘర్షణలు పల్లెపల్లెకు పాకే ప్రమాదం పొంచి ఉంది. తస్మాత్ జాగ్రత్త..!! అని రేవంత్‌ను కేటీఆర్ హెచ్చరించారు.

# ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు
## శుభ్‌మన్ గిల్ నామినేట్ ఆ ముగ్గురితో పోటీ




అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (%×జజ%) ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు భారత యువ టెస్ట్ జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నామినేట్ అయ్యాడు. ఈ అవార్డు కోసం ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్, దక్షిణాఫ్రికా స్టార్ ఆల్‌రౌండర్ వియాన్ ముల్డర్‌తో పోటీలో ఉన్నాడు. ఇటీవల ఇంగ్లండ్‌తో ముగిసిన టెస్ట్ సిరీస్‌లో ముందుండి జట్టును నడిపించాడు. ఈ క్రమంలో బ్యాటింగ ్‌లో పలు రికార్డులను నమోదు చేశాడు. గిల్ సారథ్యంలోని యువ భారత జట్టు సిరీస్‌ను 2-2తో డ్రా చేసింది. సిరీస్‌లో గిల్ 74.50 సగటుతో నాలుగు సెంచరీ సహాయంతో 754 పరుగులు చేశాడు. ఇందులో ఓ డబుల్ సెంచరీ సైతం ఉన్నది. ఈ క్రమంలో యువ కెప్టెన్ ఒకే సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ (732 పరుగులు) రికార్డును బద్దలు కొట్టాడు. సర్ డొనాల్డ్ బ్రాడ్ మ్యాన్ (810) పరుగులతో నెంబర్ వన్ స్థానంలో ఉన్నాడు ఆల్ టైమ్ కెప్టెన్ల జాబితాలో గిల్ రెండోస్థానంలో ఉన్నాడు. ఈ సందర్భంగా ఐసీసీ గిల్‌ను ప్రశంసించింది. జులై మాసంలో బాగా రాణించాడని.. మూడు టెస్టు మ్యాచుల్లో 94.50సగటుతో 567 పరుగులు చేశాడని పేర్కొంది. ఎడ్జ్‌బాస్టన్‌లో భారత్ సాధించిన రికార్డు విజయంలో గిల్‌సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన మాజీ కెప్టెన్ కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో 269 పరుగులు చేసిన గిల్.. రెండో ఇన్నింగ్స్‌లో 161 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో మొత్తంగా అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా గ్రహం గూచ్ (456) నిలువగా.. ఆ తర్వాతి స్థానంలో శుభ్‌మన్ గిల్ రెండోస్థానంలో ఉన్నాడు. ఇక దక్షిణాఫ్రికా కెప్టెన్‌గా తన తొలి మ్యాచ్‌లో ముల్డర్ బింజాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో అజేయ ంగా 367 పరుగులు చేశాడు. పేర్కొంది. ఎడ్జ్‌బాస్టన్‌లో భారత్ సాధించిన 2004లో ఇంగ్లం డ్‌పై గ్రేట్ బ్రియాన్ లారా చేసిన అత్యధిక వ్యక్తిగత స్కోర్ 400 నాటౌట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ఈ రికార్డును బద్దలు కొట్టగలిగే సమయంలో జట్టు ఇన్నింగ్స్‌ను ముల్డర్ డిక్లేర్ చేశాడు. రెండు మ్యాచుల్లో 265 .50 సగటుతో 531 పరుగులు చేశాడు. ముల్డర్ బౌలింగ్‌లోనూ తన వంతు పాత్ర పోషించాడు మొదటి టెస్ట్‌లో నాలుగు వికెట్లు సహా 15.28 సగటుతో ఏడు వికెట్లు పడగొట్టాడని ఐసీసీ పేర్కొంది. స్టోక్స్ ఆల్ రౌండ్ ప్రదర్శనను సైతం ఐసీసీ ప్రశంసించింది. భారత్‌తో జరిగిన మ్యా చుల్లో 50.20 సగటుతో 251 పరుగులు చేశాడు. 26.33 సగటుతో 12 వికెట్లు పడగొ ట్టాడు. ఒత్తిడి పరిస్థితుల్లో బ్యాట్, బంతి రెండిం టితోనూ ఐసీసీ ప్రశంసలతో ముంచెత్తింది.

# హైదరాబాదీ బౌలర్ సిరాజ్‌ను ప్రశంసించిన ఇంగ్లండ్ మాజీ ఆల్‌రౌండర్ మొయిన్ అలీ



ఇంగ్లండ్ క్రికెట్ మాజీ ఆల్‌రౌండ్ మొయిన్ అలీ టీమిండియా ఫాస్ బౌలర్ సిరాజ్‌ను ప్రశంసలతో ముంచెత్తాడు. సిరాజ్ ధైర్యం, ప్రతికూల పరిస్థితులకు తలవంచకుండా పోరాడే మనోబలం ఇతర బౌలర్లతో వేరు చేస్తుందని పేర్కొన్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదు మ్యాచు టెస్ట్ సిరీస్‌లో సిరాజ్ 23 వికెట్లు పడగొట్టాడు. ఈ సిరీస్‌ను 2-2తో డ్రా చేయడంలో కీలకపాత్ర పోషించాడు. జీఎఫ్ఎస్ డెవలప్‌మెంట్ విడుదల చేసిన ప్రకటనలో మొయిన్ అలీ.. 'సిరాజ్ ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో అద్భుత ప్రదర్శను చేశాడు. అతని శక్తి, ఆగ్రహం, స్థిరత్వం అద్భుతంగా ఉన్నాయి. భారత జట్టు మ్యాచ్ విన్నర్‌గా నిలిచాడు .బ్యాట్స్‌మెన్స్‌కు అతన్ని ఎదుర్కోవడం ఎల్లప్పుడూ సవాల్ ఉంటుంది. అతని బంతిని నియంత్రించగలిగే శక్తి చాలా ఆసక్తికరమైన విషయం. అతనో ధైర్యవంతుడూ. ఎప్పుడూ దాన్ని వదిలి పెట్టడు. ఇదే అతన్ని ప్రత్యేకంగా చేస్తుంది. క్రెడిట్ మొత్తం అతనికే దక్కుతుంది' అని చెప్పుకొచ్చాడు.జీఎఫ్ఎస్ డెవలప్‌మెంటభారత జట్టు, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి స్టార్ బ్యాట్స్‌మెన్ లేకుం డానే ఈ సారి ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లింది. జీఎఫ్ఎస్ డెవలప ్మెంటయువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాయకత ్వంలోని యువ జట్టు అద్భుతంగా రాణించింది. ఈ టూర్ సిరాజ్ ప్రత్యేకంగా నిలిచాడు. జరిగిన ఐదు టెస్టులు ఆడిన హైదరాబాదీ ఫాస్ట్ బౌలర్ ఏకంగా 185.3 ఓవర్లు ఓవర్లు వేశాడు. మొత్తం 23 వికెట్లు పడగొట్టాడు. ఇందులో తొమ్మిది వికెట్లు చివరిదైన ఓవల్ టెస్టులో తీసినవే. ఓవల్ టెస్ట్‌లో సిరాజ్ అద్భుతంగా బౌలింగ్ చేసి మ్యాచ్‌ను గెలిపించడంతో భారత్ సిరీస్‌ను 2-2తో డ్రా చేసింది.

# ఎప్పటికీ ఎల్లో జెర్సీలోనే ఆడుతా : ఎంఎస్ ధోనీ




హైదరాబాద్: చెన్నై సూపర్ కింగ్స్ ప్లేయర్ ఎంస్ ధోనీ. ఆ జట్టుతోనే భవిష్యత్తులో కొనసాగనున్నాడు. ఇటీవల జరిగిన ఓ ఈవెంట్‌లో అతను ఆ క్లారిటీ ఇచ్చాడు. 2008 నుంచి ఐపీఎల్‌లో చెన్నై టీమ్‌తోనే ధోనీ ఆడుతున్నాడు. అతని సారథ్యంలో ఆ జట్టు అయిదుసార్లు టైటిల్ కూడా నెగ్గింది. అయితే గత కొన్ని సీజన్ల నుంచి సీఎస్కే జట్టు సరిగా పర్ఫార్మ్ చేయడం లేదు. దీంతో ధోనీ కెప్టెన్సీ సామర్థ్యంపై అనుమానాలు వ్యక్తం అయ్యాయి. చివరి సీజన్‌లో రుతురాజ్ గైక్వాడ్ .. సీఎస్కే కెప్టెన్‌గా బాధ్యలు చేపట్టాడు. ధోనీ కెరీర్ ముగిసిందా అన్న అనుమానాలకు అతనే తెరదింపాడు. మళ్లీ పసుపు రంగు జెర్సీలోనే ఐపీఎల్ ఆడుతారా అని అడిగిన ప్రశ్నకు ఎంస్ ధోనీ సమాధానం ఇచ్చారు. తన నిర్ణయం తాను తీసుకునేందుకు చాలా సమయం ఉందని, ఎప్పుడూ ఎల్లో జెర్సీలోనే ఆడుతానన్నాడు. క్రికెట్ ఆడినా, ఆడకపోయినా.. తన జర్నీ ఎల్లో జెర్సీలోనే కొనసాగుతుందన్నాడు. ఎప్పుడూ దాన్ని వదిలి పెట్టడు. ఇదే అతన్ని ప్రత్యేకంగా చేస్తుంది. క్రెడిట్ మొత్తం అతనికే దక్కుతుంది' అని చెప్పుకొచ్చాడు. జీఎఫ్ఎస్‌నేను, సీఎస్కే ఒకే దగ్గర ఉన్నామన్నారుఎంస్ ధోనీ సమాధానం ఇచ్చారు. తన నిర్ణయం తాను తీసుకునేందుకు చాలా సమయం ఉందని,.చెన్నై జట్టుతో రిలేషన్ పెరిగిందని, ఓ వ్యక్తిగా ఎదగడానికి ఆ అనుభం ఎంతో సహకరించిందని, క్రికెటర్‌గా చాలా ఇంప్రూవ్ అయ్యానని, చెన్నైకి ఇది మంచిదే అని, తనకు కూడా వ్యక్తిగతంగా మంచిదే అని ధోనీ పేర్కొన్నాడు. 2025 సీజన్‌లో పాయింట్ల పట్టికలో చెన్నై జట్టు చివరి స్థానంలో నిలిచిం

# ఉద్యోగులకు టీసీఎస్ తీపి కబురు
## 80 శాతం ఉద్యోగుల వేతనాలు పెంపు




పెద్ద ఎత్తున ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించి షాకిచ్చిన భారత్‌లోని అతి పెద్ద ఐటీ సర్వీసుల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఇప్పుడు తీపి కబురు చెప్పింది. దాదాపు 80 శాతం ఉద్యోగుల వేతనాలను పెంచుతున్నట్లు తెలిపింది. టీసీఎస్ తాజా నిర్ణయంతో జూనియర్, మధ్య స్థాయి (సీ3ఏ గ్రేడ్ వరకు) ఉద్యోగులకు లబ్ధి చేకూరనుంది. సెప్టెంబర్ 1 నుంచి వేతన పెంపులను అమలు చేయనున్నట్లు ఉద్యోగులకు పంపిన ఈ మెయిల్‌లో టీసీఎస్ సీహెచ్ఆర్‌వో మిలింద్ లక్కడ్ తెలిపారు. కాగా, ఇటీవలే టీసీఎస్ పెద్ద ఎత్తున లేఆఫ్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. తన మొత్తం ఉద్యోగుల్లో 2 శాతం మందికి ఉద్వాసన పలకనున్నట్లు తెలిపింది. వచ్చే ఏడాది కల్లా దాదాపు 12,200 మంది ఉద్యోగులపై దీని ప్రభావం పడనున్నది. మధ్య స్థాయి, సీనియర్ స్థాయి ఉద్యోగులపై అధికంగా వేటు పడే అవకాశం ఉంది. ఈ విషయాన్ని టీసీఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కే కృతివేశన్ మనీకంట్రోల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. లేఆఫ్స్ ప్రకటన వేళ కంపెనీ జీతాల పెంపు నిర్ణయం ఉద్యోగులకు ఊరటనిచ్చే అంశమనే చెప్పాలి.

# ట్రంప్ టారిఫ్ ఎఫెక్ట్ స్టాక్ మార్కెట్లకు వరుస నష్టాలు




భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 50 సుంకాలను విధించిన నేపథ్యంలో స్టాక్ మార్కెట్లు నష్టాలను కొనసాగిస్తున్నాయి. ట్రంప్ బెదిరింపుల కారణంగా అంతర్జాతీయంగా కూడా మిశ్రమ సంకేతాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో దేశీయ సూచీలు కూడా నష్టాలతో మొదలయ్యాయి. అయితే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపు విషయంలో గుడ్ న్యూస్ వచ్చే అవకాశం ఉందన్న వార్తలు వస్తుండడం కాస్త సానుకాలాంశంగా కనిపిస్తోంది. కాగా, ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల బాటలో ఉన్నాయి బుధవారం ముగింపు (80, 543)తో పోల్చుకుంటే గురువారం ఉదయం దాదాపు 300 పాయింట్ల నష్టాలతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత కాస్త కోలుకుంది. పలు రంగాల్లో మదుపర్లు అమ్మకాలకు మొగ్గుచూపుతుం డడంతో నష్టాల్లోనే కదలాడుతోంది. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో సెన్సెక్స్ 279 పాయింట్ల నష్టంతో 80, 264 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 78 పాయింట్ల నష్టంతో 24, 495 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో ఫోర్టిస్ హెల్త్, లూపిన్, పిరామిల్ ఫార్మా, గ్రాన్యుయల్స్ ఇండియా, కోఫోర్జ్ లిమిటెడ్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. భెల్, జిందాల్ స్టెయిన్‌లెస్ స్టీల్, కంటైనర్ కార్పొరేషన్, భారత్ ఫోర్జ్, అదానీ పోర్ట్స్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుత ున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 111 పాయింట్ల నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 184 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 87.71గా ఉంది.

# వడ్డీ కోతకు ట్రంపే అడ్డు




ముంబై: పండగ సీజన్‌లో వడ్డీరేట్లు మరింత తగ్గుతాయ ని ఎదురుచూస్తున్న రుణగ్రహీతల ఆశలపై ట్రంప్ సుంకా లు నీళ్లు చల్లాయి. అమెరికా అధ్యక్షుడి అస్థిర వాణిజ్య విధానాలు, భారత్‌పై రెట్టింపు సుంకాల వడ్డనతో పొంచి ఉన్న ముప్పు దృష్ట్యా ఈ సారి కీలక రెపోరేటును యథాతథంగా కొనసాగించాలని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలోని ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) ఏకగ్రీవంగా నిర్ణయించింది. అలాగే, వడ్డీరేట్లపై తటస్థ దృక్పథాన్ని కూడా యధాతథంగా కొనసాగిస్తున్నట్లు ఎంపీసీ తెలిపింది. వర్ష పాతం ఆశాజనకంగా ఉండడంతో పాటు పండగ సీజన్ కొనుగోళ్లు ఆర్థిక వృద్ధికి ఊతమివ్వవ నున్నప్పటికీ, అంతర్జాతీయ వాణిజ్య సవాళ్లు ఇంకా కొనసాగుతున్నాయని ఆర్‌బీఐ గవర్నర్ అన్నారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు ఆర్‌బీఐ రెపోరేటును 1 తగ్గించింది. ఈ ప్రయోజనం ఆర్థిక వ్యవస్థకు బదిలీ అయ్యే ప్రక్రియ ఇంకా కొనసాగుతోందన్నారు. టారిఫ్‌ల అనిశ్చితి తొలిగితే, వచ్చే సమీక్షలో రెపోరేటును మరో 0.25 శాతం తగ్గించే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. వృద్ధి- ద్రవ్యోల్బణం ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి జీడీపీ వృద్ధిరేటను గతం లో అంచనా వేసిన 6.5 శాతంగా కొనసాగిస్తున్నట్లు ఆర్‌బీఐ తెలిపింది. అంతర్జాతీయ సవాళ్లు, అనిశ్చితులు పెరుగుతున్నప్పటికీ భారత్ స్థిర ధరలతో నిలకడగా వృద్ధి చెందుతోందని సంజయ్ మల్హోత్రా అన్నారు. ఈ సారి సాధారణ స్థాయి కంటే అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశాలు, ధరలు తగ్గుముఖం పట్టడం, ఉత్పత్తి సామర్థ్య వినియోగం పెరగడం, సానుకూల ఆర్థిక పరిస్థితులు దేశీయ ఆర్థిక కార్యకలాపాలకు మద్దతివ్వనున్నాయని ఆర్‌బీఐ పేర్కొంది. దేశీయ సేవల రంగం చురుకుగా వృద్ధి చెందుతున్నదని, ముందు నెలల్లో నిర్మాణం, వాణిజ్యం పుంజుకోనుందని ఆర్‌బీఐ ఈ సందర్భంగా ప్రస్తావించింది. ఈ ఆర్థిక సంవత్సరానికి వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం అంచనాను మాత్రం గతంలో ప్రకటించిన 3.7 శాతం నుంచి 3.1 శాతానికి తగ్గించింది. అయితే, ఈ జూన్‌లో ఆరేళ్ల కనిష్ఠ స్థాయి 2.1 శాతానికి జారుకున్న ద్రవ్యోల్బణం ఆర్థిక సంవత్సరాంతంలో మళ్లీ ఎగబాకి 4 శాతం దాటవచ్చునని ఆర్‌బీఐ గవర్నర్ హెచ్చరి ంచారు. ద్రవ్యోల్బణంపై సుంకాల ప్రభావం ఉండదురిటైల్ ద్రవ్యోల్బణంపై అమెరికా సుంకాల ప్రభావం పెద్ద గా ఉండకపోవచ్చని మల్హోత్రా అన్నారు. ఒకవేళ అమెరికా పై భారత్ ప్రతీకార సుంకాలు విధిస్తే కొంత ప్రభావం పడే అవకాశం ఉన్నప్పటికీ, మన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టకపోవచ్చన్నారు. వినియోగదారుల ధరల సూచీలో (సీపీఐ) 50 శాతం ఆహారోత్పత్తులేనని.. అంతర్జాతీయ పరిణామాలతో వాటి ధరలకు సంబంధం లేదన్నారు. ట్రంప్ వ్యాఖ్యకు దీటైన స్పందనభారత్ మృత ఆర్థిక వ్యవస్థ అంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యకు ఆర్‌బీఐ గవర్నర్ తనదైన శైలిలో స్పందించారు. భారత ఆర్థిక వ్యవస్థ పరిస్థితి చాలా బాగుందని, ప్రపంచ ఆర్థిక వృద్ధిలో అమెరికా కంటే భారత్ పాత్రే అధికమని ఆయన అన్నారు. ఈ సారి మన జీడీపీ వృద్ధిరేటు 6.5 శాతంగా ఉండవచ్చు. 2025లో ప్రపంచ జీడీపీ వృద్ధిరేటు 3 శాతంగా ఉండవచ్చని అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) అంచనా వేసింది. ప్రపంచ ఆర్థిక వృద్ధిలో భారత్ వాటా 18 శాతంగా ఉండగా.. అమెరికా వాటా దాదాపు 11 శాతమేనని మల్హోత్రా అన్నారు. మన దేశం వేగంగా వృద్ధి చెందుతున్న నేపథ్యంలో ముందు ప్రపంచ వృద్ధితో మన వాటా మరింత పెరగనుందన్నారు ట్రెజరీ బిల్లుల్లో పెట్టుబడులకూ సిప్‌చిన్న మదుపరులకు ప్రభుత్వ సెక్యూరిటీల్లో పెట్టుబడులను మరింత సులభతరం చేసేందుకు ఆర్‌బీఐ మరో కీలక నిర్ణయం తీసుకుంది. క్రమానుగత పెట్టుబడి పథకాల (సిప్) ద్వారా రిటైల్ మదుపరులు ప్రభుత్వ ట్రెజరీ బిల్లుల్లో పెట్టుబడి పెట్టేందుకు తన రిటైల్ డైరెక్ట్ ప్లాట్‌ఫామ్‌ను అందుబాటులోకి తేవాలనుకుంటోంది. ఇన్వెస్ట్‌మెంట్, రీ-ఇన్వెస్ట్‌మెంట్ ఆప్షన్లతో కూడిన ఆటో-బిడ్డింగ్ వసతిని రిటైల్ డైరెక్ట్ వేదిక ద్వారా ప్రవేశపెట్టనున్నట్లు రిజర్వ్ బ్యాంక్ తెలిపింది. తద్వారా మదుపరులు ట్రెజరీ బిల్లుల ప్రాథమిక వేలంలో ఆటోమేటిక్‌గా బిడ్లను సమర్పించే వెసులుబాటు లభిస్తుంది.

# జియో యూజర్లకు గుడ్‌న్యూస్

జియో తన కస్టమర్ల కోసం ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తూనే ఉంది. దేశంలో మొట్టమొదటి టెలికాం నెట్‌వర్క్ ప్రొవైడర్‌గా జియో అటువంటి ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. ఇది కేవలం రూ. 51 చెల్లించడం ద్వారా వినియోగదారులకు అపరిమిత 5%+% డేటా ప్రయోజనాన్ని అందిస్తుంది. జియో 5%+% నెట్‌వర్క్ కవర్ ప్రాంతంలో నివసించే, 5%+% స్మార్ట్‌ఫోన్‌లను ఉపయోగించే వినియోగదారులకు ఈ ఆఫర్ ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది. మీరు జియో కస్టమర్ అయితే అపరిమిత 5%+% డేటా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. జియో అధికారిక వెబ్‌సైట్ ప్రకారం.. జియో రూ.51 ప్లాన్ వినియోగదారులకు డేటాను అందించడానికి ప్రత్యేకంగా రూపొందించారు. ఈ ప్లాన్ 3%+దీ% హై స్పీడ్ 4%+దీ% డేటాతో పాటు అపరిమిత 5%+% డేటాను అందిస్తుంది. ఈ ప్లాన్ చెల్లుబాటు ప్రత్యేకంగా 1.5%+దీ% రోజువారీ డేటాతో కూడిన ప్లాన్‌కు వర్తిస్తుంది. ఇది 1 నెల వరకు చెల్లుతుంది. ఈ డేటా ప్లాన్‌ను ఈ కొనసాగుతున్న యాక్టివ్ ప్లాన్‌లతో కలపడం ద్వారా వినియోగదారులు అపరిమిత 5%+% డేటాను పొందవచ్చు. దీనితో పాటు జియో రూ.101, రూ.151 ప్లాన్‌ల సబ్‌స్క్రైబర్‌లకు అపరిమిత 5%+% డేటా కూడా అందించనుంది.

# ‘వార్ 2’ ప్రమోషన్స్.. ఒకరిపై ఒకరు సవాళ్లు విసురుకున్న హృతిక్ రోషన్, ఎన్టీఆర్.

బాలీవుడ్ అగ్ర నటుడు హృతిక్ రోషన్, టాలీవుడ్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ కలిసి నటిస్తున్న భారీ యాక్షన్ చిత్రం ‘వార్ 2. ఈ చిత్రం మరో వారం రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఇండిపెండెన్స్ డే కానుకగా ఈ చిత్రం ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ క్రమంలోనే వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నారు ఈ స్టార్ హీరోలు. అయితే తాజాగా ఈ నటులు ఒకరిపై ఒకరు సవాళ్లు విసురుకున్నారు.జూనియర్ ఎన్టీఆర్ ‘వార్ 2’ సినిమాలో తన పోస్టర్‌తో ఉన్న ఒక భారీ బిల్ బోర్డ్‌ను హృతిక్ రోషన్ ఇంటికి పంపించి సవాళు “ఘుంగ్రూ టూట్ జాయేంగే పర్ హమ్‌సే యే వార్ జీత్ నహీ పావోగే” (గుంఘ్రూలు పగిలిపోవచ్చు, కానీ ఈ యుద్ధాన్ని మీరు మాతో గెలవలేరు) అంటూ హృతిక్‌ని సవాలు చేశాడు. దీనికి హృతిక్ సమాధానమిస్తూ.. జూనియర్ ఎన్టీఆర్ ఇంటికి హృతిక్ పోస్టర్ ఉన్న ఒక బిల్ బోర్డ్‌ను పంపారు. ఈ బిల్ బోర్డ్‌లో మీరు ‘నాటు నాటు’ డాన్స్ ఎంత చేసినా, ఈ యుద్ధంలో గెలిచేది మాత్రం నేనే అంటూ హృతిక్ బదులిచ్చాడు. దీనికి ఎన్టీఆర్ బదులిస్తూ.. నైస్ రిటర్న్ గిఫ్ట్ హృతిక్ సర్ అంటూ సరధాగా సమాధానమిచ్చాడు. ఈ ఇద్దరు స్టార్ హీరోల మధ్య జరుగుతున్న ఈ సరదా సంభాషణ ‘వార్ 2’ చిత్రంపై ప్రేక్షకుల్లో మరింత ఆసక్తిని పెంచుతోంది.







# మహిళా అభిమాని పాదాలను తాకి ముద్దు పెట్టుకున్న రణ్‌వీర్ సింగ్

బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నాడు. ఒక వృద్ధ అభిమాని పట్ల ఆయన చూపించిన ప్రేమ, గౌరవం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముంబైలోని ఒక డబ్బింగ్ స్టూడియోకి వెళ్లి బయటికి వచ్చిన రణ్‌వీర్ సింగ్‌ని చూడడానికి అభిమానులు ఒక్కసారిగా ముందుకొచ్చారు. ఈ క్రమంలోనే ఒక వృద్ధ మహిళా అభిమాని కూడా తన చేతిని ముందుకు చాచి పలకరించాలని చూసింది. ఇది గమనించిన రణ్‌వీర్, వెంటనే ఆమె వద్దకు వెళ్లి నమస్కరించి, ఆప్యాయంగా పలకరించారు. అంతేకాదు, ఆమె పాదాలను తాకి, ఆమె చేతిని ముద్దు పెట్టుకుని తన గౌరవాన్ని చాటుకున్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.సినిమాల విషయానికి వస్తే.. రణ్‌వీర్ ప్రస్తుతం ‘ధురంధర్’ అనే సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాకు నేషనల్ అవార్డు విన్నర్ ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తుండగా.. ‘ఉరి: ది సర్జికల్ స్ట్రైక్’ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తున్న రెండవ చిత్రం ఇది. దీంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. రణ్‌వీర్ సింగ్ ఇందులో గ్యాంగ్‌స్టర్‌గా కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రం 2025 డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.



# అందరూ బాగుండేలా చూస్తా



సినీ కార్మికుల సమ్మె నిర్ణయంతో ప్రస్తుతం టాలీవుడ్‌లో నెలకొన్న పరిస్థితులు తెలిసిందే. ఈ నేపథ్యంలో పలువురు నిర్మాతలు బుధవారం నందమూరి బాలకృష్ణను కలిశారు. ఈ సమావేశంలోని కీలక అంశాలను నిర్మాత ప్రసన్నకుమార్ మీడియాకు తెలిపారు. ‘నిర్మాత బాగుండాలని బాలకృష్ణ ఎప్పుడూ చెబుతు ంటారు. అదే విషయాన్ని మరోసారి గుర్తుచేశారు. వర్కింగ్ డేస్ ఎంత ఎక్కువ అయితే అంత మంచిదన్నారు. అవసరం మేరకే కార్మి కులను తీసుకోవాలని సూచించారు. అటు నిర్మాతలు, ఇటు కార్మికులు అంతా బాగుండేలా తాను చూసుకుంటానన్నారు. థియేటర్ల సమస్య లను దృష్టిలో పెట్టుకుని ఏడాదికి నాలుగు సినిమాల్లో నటిస్తానని చెప్పారు. సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని మాటిచ్చారు’ అని ప్రసన్నకుమార్ తెలిపారు. రేపటితో సమస్య పరిష్కారమవుతుందని ఆశిస్తున్నా: సి కల్యాణ్‌నిర్మాత సి.కల్యాణ్‌తో ఫిల్మ్ ఫెడరేషన్ ప్రతినిధులు బుధవారం సమావేశమయ్యారు. అనంతరం సి.కల్యాణ్ మీడియాతో మాట్లాడుతూ “ఇప్పటివరకూ పరిశ్రమలో ఏర్పడిన సమస్యలను సినిమా వాళ్లే పరిష్కరించుకున్నారు. ఒకప్పుడు దర్శకుడు దాసరి నారాయణరావు ఇలాంటి సమస్యలను పరిష్కరించేవారు. ఇప్పుడున్న సినీ ప్రముఖులు ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తారు. సినిమా వాళ్లకు ప్రభుత్వంతో పనిలేదు. టికెట్ల పెంపు కోసమే ప్రభుత్వాన్ని నిర్మాతలు సంప్రదిస్తారు. ఫిల్మ్ ఫెడరేషన్ కార్మికులకు అభద్రతా భావం లేదు. నిర్మాత విశ్వప్రసాద్ ఇక్కడ కార్మికులకు టాలెంట్ లేదనడం కరెక్ట్ కాదు. రేపటిలోగా ఈ సమస్య పరిష్కారం అవుతుందని ఆశిస్తున్నాను’ అని సి.కల్యాణ్ పేర్కొన్నారు.నాకు సినీ కార్మికులపై ఎలాంటి కోపం లేదు: విశ్వ ప్రసాద్ ‘సినీ కార్మికులపై నాకు ఎలాంటి కోపం లేదు. నేను ఆవేశం, బాధతో ఆ వ్యాఖ్యలు చేయలేదు. పరిశ్రమలో జరుగుతున్న వ్యవహారంపైనే మాట్లాడాను. ఒక్కరు చేయాల్సిన పనిని ఇరవై మంది చేస్తామనడం సమంజసం కాదు. టాలీవుడ్‌లో స్కిల్ వర్కర్స్‌కు లోటు ఉంది. నేనయితే స్కిల్ ఉన్న వారితోనే సినిమాలు చేయాలనుకుంటున్నాను. అయితే పరిశ్రమలో నా ఒక్కడి నిర్ణయం నడవదు కాబట్టి, అందరం కలసి ఓ నిర్ణయం తీసుకుంటాము’ అని నిర్మాత విశ్వప్రసాద్ పేర్కొన్నారు.ఈ సమ్మెతో మాకు సంబంధం లేదు: వద్దే కరుణాకర్ రెడ్డి‘తెలుగు చలనచిత్ర పరిశ్రమలో జరుగుతున్న సమ్మెకి, తెలంగాణ సినిమా ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్‌లో ఉన్న కార్మిక సంఘాలకు సంబంధం లేదు’ అని ఫెడరేషన్ అధ్యక్షుడు వద్దే కరుణాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ‘ఈ సమ్మె మా దృష్టికి రాలేదు. మా ఛాంబర్ తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌తో అనుసంధానమై ఉంది. చలనచిత్ర నిర్మాతల మండలితోనే కలిసి పని చేస్తాం. తెలంగాణ ఫెడరేషన్‌లోని వారు అన్ని విభాగాల్లోనూ పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారు. వివాదాన్ని తెలంగాణ కార్మిక శాఖ కమిషనర్‌కు, తెలంగాణ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లాం’ అని అన్నారు.

# పూరి గుడిసెలో ఉండేవాళ్లం పాములు వచ్చేవి

స్టార్ హీరో సూర్య రీసెంట్ గా రెట్రో సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు.కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా భారీ అంచనాల మధ్య విడుదలైంది. కానీ ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర పెద్దగా ప్రభావం చూపలేదు. ఈ సినిమాలో పూజాహెగ్డే హీరోయిన్ గా నటించింది. కాగా సూర్య గురించి ఆయన క్రేజ్ గురించి అందరికి తెలిసిందే. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ తనకంటూ సపరేట్ స్టైల్ ను క్రియేట్ చేసుకున్నారు. సూర్యకు తెలుగులోనూ మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. సూర్య తన కెరీర్ లో ఎన్నో వైవిధ్యమైన సినిమాలు చేసి విజయాలను అందుకున్నారు. గజినీ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు కూడా దగ్గరయ్యారు.సూర్య నటించిన అన్ని సినిమాలు దాదాపు తెలుగు లోనూ రిలీజ్ అయ్యాయి. ఇక సూర్య సతీమణి జ్యోతిక గురించి కూడా అందరికి తెలిసిందే.. ఆమె కూడా హీరోయిన్ గా పలు సినిమాల్లో నటించి మెప్పించింది. అనాథలను ఎంపిక చేసి వారికి కేజీ నుంచి పీజీ వరకు ఉచితంగా విద్యను అందిస్తున్నాడు సూర్య. ఇందు కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాడు. అగరం ఫౌండేషన్ స్కూల్ కోసం తమ ఇంటినే ఉదారంగా ఇచ్చేసిన గొప్ప మనసు సూర్యది.ఇటీవలే ఈ సంస్థ 15వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. అగరం ఫౌండేషన్ ప్రారంభమై 15 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా చెన్నైలో ఆదివారం సాయంత్రం ఒక గ్రాండ్ ఈవెంట్ నిర్వహిం చారు. సూర్యతో పాటు అతని భార్య జ్యోతిక, సోదరుడు కార్తీ, కమల్ హాసన్, డైరెక్టర్ వెట్రిమారన్ తదితరులు ఈ వేడుకకు హాజరయ్యారు. ఈ ఈవెంట్ లో ఓ యువతి మాట్లాడుతూ అగరం ఫౌండేషన్ ద్వారా తన జీవితం మారిపోయిందని తెలిపింది. అలాగే ఆమె మాట్లాడుతూ.. నా పేరు జయప్రియ.. నేను ఇన్ఫోసిస్‌లో జాబ్ చేస్తున్నా.. మేము ఇప్పుడు సంతోషంగా ఉన్నాం.. కానీ ఒకప్పుడు మేము పేదరికంలో జీవించాం.. మాది నిరుపేదకుటుంబం. మా తండ్రి తాగుడికి బానిసయ్యాడు. మేము ఓ చిన్న గుడిసెలో జీవించేవాళ్లం. నేను సంపాదించిన డబ్బుతో మంచి ఇల్లు కట్టాలి. అందులో అమ్మానాన్న ప్రశాంతంగా నిద్రించాలి. ఫైనల్ గా నా కల నిజమైంది. ఒకటి కాదు రెండు ఇళ్లు కట్టాను. దీనంతటికీ కారణం అగరం ఫౌండేషన్. చదువెందుకు అని అందరూ అంటారు.. కానీ ఆడపిల్లలను చదివించండి.. చదువుతో ఏదైనా సాధించ వచ్చు అంటూ చెప్పుకొచ్చింది. ఆమె ఎమోష్ నల్ కామెంట్స్ తో సూర్య కన్నీళ్లు పెట్టుకున్నాడు.



# మయసభ వెబ్ సిరీస్ రివ్యూ




ఎడిటర్: ప్రవీణ్ కేఎల్నిర్మాతలు: విజయ్ కృష్ణ లింగమనేని, శ్రీ హర్షదర్శకులు: దేవా కట్టా, కిరణ్ జయకుమార్క్రియేటర్: దేవా కట్టాఎపిసోడ్స్: 9 (యావరేజ్ డ్యూరేషన్ 40 నిమిషాలు తెలుగులో వెబ్ సిరీస్ కల్చర్ మెల్లమెల్లగా డెవలప్ అవుతుంది. అయితే అన్నీ టచ్ చేస్తున్నారు కానీ పొలిటికల్ మాత్రం టచ్ చేయడం లేదు. హిందీలో మహారాణి, సిటీ ఆఫ్ డ్రీమ్స్ లాంటి సాలిడ్ పొలిటికల్ సిరీస్‌లు వచ్చి సూపర్ సక్సెస్ అయ్యాయి. మన దగ్గర అలాంటి ప్రయత్నం చేసారు దేవా కట్టా. రాష్ట్ర, కేంద్ర రాజకీయాల్లో జరిగిన కొన్ని సంఘటనల ఆధారంగా మయసభ సిరీస్ రూపొందించారు. తాజాగా ఈ సిరీస్ స్ట్రీమ్ అవుతుంది. మరి ఇదెలా ఉంది..? రాజకీయంగా ఏదైనా సంచలనాలు క్రియేట్ చేయబోతుందా అనేది పూర్తి రివ్యూలో చూద్దాం..కథ:కృష్ణమనాయుడు (ఆది పినిశెట్టి), ఎమ్మెస్ రామిరెడ్డి (చైతన్య రావు) ఇద్దరూ మంచి స్నేహితులు. ఎమ్మెస్సార్ ఫ్యాక్షన్ ఫ్యామిలీ నుంచి వచ్చినా కూడా.. వైద్యుడిగా స్థిరపడతాడు. మరోవైపు నాయుడు మాత్రం చిన్నప్పటి నుంచి రాజకీయాల్లోకి రావాలి.. జనానికి ఏదో ఒకటి చేయాలి అనే కాంక్షతో ఉంటాడు. కాలేజ్ లైఫ్‌తో నాయుడు, రెడ్డి కలుస్తారు.. ప్రాణ స్నేహితులుగా మారతారు. విధి ఈ ఇద్దరినీ ఒకే పార్టీలో చేరేలా చేస్తుంది.. ఇద్దరూ చాలా చిన్న వయసులోనే ఎమ్మెల్యేలు, మంత్రులు అవుతారు.. ఆ తర్వాత నాయుడు మామ, తెలుగు తెర ఇలవేల్పు అయిన అగ్ర నటుడు ఆర్‌సీఆర్ (సాయి కుమార్) రాజకీయ పార్టీ పెట్టడంతో అక్కడికి వెళ్లిపోతాడు. అలా అప్పటి వరకు ఒకే పార్టీలో ఉన్న నాయుడు, రెడ్డి రాజకీయంగా విరోధులు అవుతారు. ఆ తర్వాత ఏం జరిగింది అనేది కథ..కథనం: ప్రస్థానం, రిపబ్లిక్ లాంటి సినిమాలతో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించు ్కున్న దర్శకుడు దేవా కట్ట. సినిమాలు ఫాలో అయ్యే వాళ్లకు ఈయన గురించి చెప్పనక్కర్లేదు. దేవా కట్టా అనే పేరు చూసి సినిమాకు వెళ్లే వాళ్లు కూడా లేకపోలేదు. తక్కువ సినిమాలే చేసినా కానీ వచ్చిన గుర్తింపు మాత్రం ఎక్కువే. ప్రస్థానంతో రాజకీయ నేపథ్యం ఉన్న సినిమాలకు ఈయన కేరాఫ్‌గా మారిపోయాడు. ఈరోజుకు కూడా తెలుగులో బెస్ట్ పొలిటికల్ థ్రిల్లర్ ఏది అంటే మరొక ఆలోచన లేకుండా ప్రస్థానం అంటారు. దేవ కట్ట ఆలోచన శైలి ఎలా ఉందో ఈ సినిమా చూస్తే అర్థమయి పోతుంది. అంత అద్భుతమైన సినిమా తీసిన ఈయన.. ఆ తర్వాత పొలిటికల్ సినిమాలకు దూరం అయిపోయాడు. ఇలాంటి సమయంలో సినిమాలు కాదని మయసభ అనే వెబ్ సిరీస్ చేసాడు. రాష్ట్ర కేంద్ర రాజకీయాలను మలుపు తెప్పిన ఎన్నో సంఘటనలను ఆధారంగా చేసుకొని ఈ సిరీస్ రూపొందించాడు దేవా కట్ట.కల్పితం అని ఆయన చెప్తున్నాడు కానీ ఇందులో ఉన్న ప్రతీ పాత్ర మనకు నిజంగా కనిపించేదే.. ఎక్కడో ఓ చోట పలకరించేదే. 1975 నుంచి 1995లో ఆశ్రమ్ (వైస్రాయ్) హోటల్ వరకు దేశంలో జరిగిన ప్రతి సంఘటనను టచ్ చేస్తూ ఈ సిరీస్ తెరకెక్కించాడు. ఎపిసోడ్స్ వైజ్‌గా చూసుకుంటే మొదటి ఎపిసోడ్ నుంచి మూడు ఎపిసోడ్స్ వరకు రెడ్డి, నాయుడు క్యారెక్టర్స్ పరిచయం కోసమే తీసుకున్నాడు. అలాగే విజయవాడ రాజకీయాలు కూడా టచ్ చేసాడు. అక్కడ మోహన్ రధా, రంగా క్యారెక్టర్స్‌ను గుర్తు రాజకీయాలు చూపించారు మేకర్స్. చాలా వరకు వాస్తవిక సంఘటనలే ఈ సిరీస్‌లో ఉన్నాయి. అడుగడుగునా తెలుగు రాష్ట్రాల్లో జరిగిన ఘటనలే కళ్ల ముందు కనిపిస్తాయి. అందుకే ఇది నిజం లాంటి అబద్ధం అంటూ ప్రమోట్ చేసాడు దేవా కట్టా. ఇందులో మెయిన్ క్యారెక్టర్స్ ఇద్దరు చంద్ర బాబు నాయుడు, వైయస్ రాజశేఖర్ రెడ్డి అని చూడగానే అర్థమవుతుంది. వాళ్లనే కృష్ణమ నాయుడు, ఎమ్మెస్ రామిరెడ్డిగా చూపించాడు. కానీ అదేం లేదు.. మీకు అలా అనిపిస్తే నేనేం చేయలేను అంటూ తన వాదన వినిపిస్తున్నాడు దేవా కట్ట

# పెద్ద హీరో అరుపులు తమన్నా ఏడుపు క్షమాపణలు

అతి చిన్న వయసులోనే సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చారు మిల్కీబ్యూటీ తమన్నా. దక్షిణాదిలో అగ్ర హీరోలందరి సరసనచన ఆమె అవకాశాల ందుకున్నారు. నటిగా మంచి గుర్తింపు పొంది టాలీవుడ్‌లో అగ్ర కథానాయికల్లో ఒకరిగా ఉన్నారు. ప్రస్తుతం సినిమాలతోపాటు వెబ్ సిరీస్‌లతోనూ అలరిస్తున్నారు. తాజాగా బాలీవుడ్‌లో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూ తన కెరీర్ బిగినింగ్ డేస్‌ను గుర్తు చేసుకున్నారు. ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ తొలినాళ్లను గుర్తుచేసుకున్నారు. ప్రారంభంలో చాలా ఇబ్బందులు ఎదురయ్యాయని ఆ విషయాన్నే మేకర్స్‌కు చెప్పగా ఆమె స్థానంలో మరో నటిని తీసుకొచ్చి పెట్టారని తమన్నా చెప్పారు.‘నేను టీనేజ్‌లోనే ఇండస్ట్రీలోకి వచ్చాను. అప్పట్లో నాకేం తెలియదనుకునేవారు. నా నమ్మకాన్ని దెబ్బ తీయాలని చాలామంది ప్లాన్ చేశారు. ఇలా ఎన్నో సందర్భాల్లో జరిగింది. చాలా అవమానాలు ఎదుర్కొన్నా. పరిశ్రమకు వచ్చిన కొద్దికాలంలోనే సౌత్‌లో ఓ పెద్ద స్టార్‌తో నటించే అవకాశం వచ్చింది. అతనితో కొన్ని సీన్స్ చేస్తున్నప్పుడు అసౌకర్యంగా, కష్టంగా అనిపించింది. ఇబ్బందిగా ఉంది నేను చేయలేనని దర్శకనిర్మాతలకు చెప్పాను. అప్పుడా స్టార్ హీరో ‘హీరోయిన్‌ను మార్చేయండి’ అని నాపై గట్టిగా అరిచాడు. ఆ అవమానాన్ని భరించిన ఏదో పెద్దాయన కదా అని సైలెంట్‌గా ఉన్నా. ఆయన మాత్రం షూటింగ్ మధ్యలో యూనిట్ అందరిలో పెద్దగా కేకలు వేశాడు. మరుసటిరోజు ఆయనే నా వద్దకు వచ్చి క్షమాపణలు చెప్పాడు. కోపం రావడంతో అరిచానని చెప్పాడు. నాతో అలా ప్రవర్తించి ఉండకూడదని పశ్చాత్తాపపడ్డాడు’ అని తమన్నా తెలిపారు. అయితే ఆ బిగ్‌స్టార్ ఎవరనేది మిల్కీబ్యూటీ గోప్యంగా ఉంచింది. ‘శ్రీ’ సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకొచ్చారు తమన్నా. శేఖర్ కమ్ముల ‘హ్యాపీడేస్’ సూపర్‌హిట్ కావడంతో అవకాశాలు వరుస కట్టాయి. అతి తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్ ఎదిగింది. తాజాగా ‘రైడ్ 2’తో ఓ ప్రత్యేక సాంగ్‌తో అలరించింది. ఇప్పుడు హిందీలో ఆమె నటిస్తున్న నాలుగు చిత్రాలు సెట్స్‌పై ఉనాయి. ఓదెల 2 తర్వాత మరో తెలుగు సినిమా అంగీకరించలేదు తమన్నా.



Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794